వరంగల్ ప్రభాత వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శుక్రవారం 2, డిసెంబర్, 2022 16 పేజీలు



## జిల్లా ఓటరునమోదుపై ఎలక్టోల్ అబ్జర్వర్ సంతృప్తి



ఓటరునమోదు మార్పులు చేర్పులు వందశాతం పూర్తిచేయాలి

# అవినీతి అధికారులపై ఏసీబీ కన్ను..!



ప్రభుత్వ శాఖలలో గుబులు పుట్టిస్తున్న ఏసీబీ

పెద్ద చేపల కోసం..చిరు ఉద్యోగుల బలేనా..

ఏటా కోట్లు మారుతున్న లంచాలు..!

కొన్ని శాఖల అధికారులపై నిఘా ఉంచిన ఏసీబీ..?

**ప్రభాతవార్త ప్రతినిధి , జయశంకర్ భూపాలపల్లి:**

ప్రభుత్వ కార్యాలయాలలో లంచం అనే మాట లేకుండా పేద ప్రజలకు ప్రభుత్వ పరమైన పనులు చేసి పెట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం చెప్పకనే చెబుతుంది. అయితే కొందరు అవినీతి అధికారుల తీరుతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందన్న సమాచారంతో అవినీతి అధికారుల ఆట కట్టించాలని ఏసీబీ దాడులు చేస్తూ లంచ అవుతారులను జైలుకు పంపిస్తున్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల సొమ్ము లంచాలుగా అధికారులు తీసుకుంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి.



2 లో..

# నత్తనడకలా... ఎత్తిపోతల..!



మంజూరై నాలుగేళ్లు

కొన 'సాగుతున్న' పనులు

జాడ లేని విద్యుత్ లైన్

గ్యాస్ పైప్‌లైన్ నెపంతో జాప్యం

**గూడూరు, ప్రభాతవార్త :**

ఆ గ్రామ రైతుల సుదీర్ఘ పరిశ్రమ తమ గ్రామానికి తలాపునే ఉన్న పాకాల వాగు నీటిని తమ పంట పొలాలకు ఉపయోగించుకోవాలనుకున్నారు... అందుకోసం వాగు నుండి తమకు ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలంటూ పాలకుల చుట్టూ ఐదేళ్లపాటు తిరిగారు. అపర భగీరథుల్లాగా వారు చేసిన ప్రయత్నం ఫలించి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఎట్టకేలకు ఎత్తిపోతల పథకం మంజూరు చేసింది. రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు అధికారులు రూపొందించిన సమగ్ర ప్రణాళికా నివేదిక ఆధారంగా నిధులు మంజూరయ్యాయి.

2 లో..

# రైతుల కంట్లో కన్నీళ్లు



భగీరథ లీకేజితో 12 ఎకరాల ధాన్యం నీళ్లపాలు

నష్టపరిహారం చెల్లించాలని రైతుల రాస్తారోకో

2 లో..

# ఏజెన్సీలో మావోయిస్టు కరపత్రాల కలకలం!

**తాడ్వాయి, ప్రభాతవార్త :**

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని తాడ్వాయి, ఏటూరునాగారం మండలాల్లో మావోయిస్టుల పేరుతో కరపత్రాలు వెలియడం కలకలం సృష్టించింది. ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్న తరుణంలో మావోయిస్టు పార్టీ పీఎల్‌జీఏ వారోత్సవాలను నిర్వహించాలని రెండు రోజుల క్రితమే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాన రోడ్డు వెంబడి కరపత్రాలు వెదజల్లడం సంచలనం రేపింది.

16లో..

తెరాస, కాంగ్రెస్, మరోప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజల చేతిలో శిక్ష తప్పదు

ములుగు డీసీవో ప్రజాధనాన్ని దోపిడితో కంపెనీ చలామణి పద్ధతి మార్చుకో

పీఎల్‌జీఏ వారోత్సవాల వేళ వెలసిన కరపత్రాలు

తాడ్వాయి, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మండలాల రాజకీయ నాయకులకు హెచ్చరికలు



## అవినీతి అధికారులపై ఏసీబీ కన్ను..!

(మొదటి పేజీ తరువాయి..)

ఇదే పరిణామాలు ఇలాగే కొనసాగితే ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం పోతుందని దీనిని ప్రక్షాళన చేయాల్సిన అవసం ఉందని, ఏ వ్యవస్థలో కూడా అవినీతికి తావు ఉండకూడదని ప్రభుత్వ యంత్రాంగం స్పష్టం చేసిన నీటిమీది మాటలుగానే మిగిలి పోతున్నాయి. ప్రధానమైన రెవెన్యూ, పోలీస్, మండల పరిషత్, విద్యుత్, మున్సిపల్, పంచాయతీరాజ్, ట్రెజరరీ, మెడికల్, సర్వే డిపార్ట్‌మెంట్ ఇలా అనేక కార్యాలయాలలో సంవత్సరాలుగా పేరుకుపోయినా అవినీతిని వెలికితీసి, అవినీతి అధికారుల ఆటకట్టిస్తున్న కానీ కొంమందిలో మాత్రం చేతులు చూపడం మానక వాటిని పెడచెవిన పెట్టేసుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏసీబీ ఆకస్మిక దాడులు చేసి జైలుకు పంపించిన సంఘటనలు అనేకం ఉన్నాయి.

**-ప్రభుత్వ కార్యాలయాలలో..**

ప్రభుత్వ కార్యాలయాలలో లంచాల విషయంలో ప్రతి పనికి లంచం లేనిదే పనిచేయడం లేదనే ఆరోపణలు భగ్గుమంటున్నాయి. చాలామంది ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగలేక ఇబ్బందులు పడలేక లంచాలు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు. లంచం తీసుకోవడం ఎంత నేరమో, లంచం ఇవ్వడం కూడా అంతే నేరమైనా సంగతి తెలిసి కూడా తప్పనిసరి పరిస్థితుల్లో ఇస్తున్నట్లు కొందరూ బాధితులు వాపోతున్నారు. ఇప్పటికే జిల్లాలోని కొందరూ అవినీతి అధికారుల పేర్లను ఏసీబీ అధికారులు సేకరించినట్లు తెలిసింది. వారిపై నిఘా ఉంచడంతో పాటు వారి ఆస్తుల వివరాలను కూడా సేకరిస్తున్నట్లు సమాచారం.

**-చిన్న స్థాయి ఉద్యోగులు బలి..**

ఉన్నత స్థాయి అధికారుల కోసం చిన్న స్థాయి ఉద్యోగులు లంచాలు తీసుకుంటూ బలవుతున్నారు. ఉన్నత అధికారులు నేరుగా లంచాలు తీసుకోకుండా వారి దగ్గర చేసే సిబ్బంది ద్వారా లంచాలు తీసుకుంటూ వారి పబ్బం గడుపుకుంటున్నారు. ఉద్యోగుల తీరుతో విసుగుబుట్టి పోయిన కొందరూ బాధితులు ఏసీబీని ఆశ్రయించడంతో ఏసీబీ అధికారులు చేస్తున్న దాడులలో ఇప్పిటి వరకు చిన్నస్థాయి ఉద్యోగులే బలవుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఏదిఏమైనా కానీ అధికారుల తీరుపై వస్తున్న విమర్శల నేపథ్యంలో ప్రభుత్వం కూడా అనేక సంవత్సరాలుగా అధిక స్థాయిలో అవినీతి అధికారులపై ఆకస్మిక తనిఖీలు చేయించి అవినీతిని లేకుండా చేయాలని పలువురు కోరుతున్నారు.

## నత్తనడకలా...ఎత్తిపోతల..!

(మొదటి పేజీ తరువాయి..)

అయితే పథకం మంజూరు కోసం రైతులు ఎంతకాలం తిరగాల్సి వచ్చిందో అది పూర్తి కావడానికి కూడా అంతే సమయం పడుతున్న పరిస్థితి నెలకొని ఉంది. నత్తనడకలా కొనసాగుతున్న ఎత్తిపోతల పథకం పనులు రైతులను ఎదురు చూపులకు గురి చేస్తున్నాయి. యేడాదికో పని చొప్పున ఒకటొకటిగా నెమ్మదిగా జరుగుతున్న పనులు అప్పుడప్పుడు అవాంతరాలను కూడా ఎదుర్కొంటున్నాయి. మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందంగా ఎత్తిపోతల పథకం పైపులైన్ల విస్తరణ పనులకు ఎదురైన మరో ఆకంటం నెపంగా పనుల్లో మరింత జాప్యాన్ని చేస్తున్నారు. ఈ పథకం ప్రారంభమైతే గ్రామానికి చెందిన సుమారు వెయ్యి మంది రైతులు లబ్ధి పొందే అవకాశం ఉండగా ఏనాటికి ఈ పనులు పూర్తవుతాయో అన్న నిరాశతో వారు రోజులు గడుపుతున్నారు. ప్రతి యేడు యాసంగి పంటలను కేవలం వాగు పరిసరాల్లో ఉన్న రైతులు మాత్రమే సాగు చేస్తుండగా ఎత్తిపోతల పథకం లక్ష్యాన్ని అందుకోలేని ఎగువ ప్రాంత రైతులు మాత్రం నిట్టూర్పులతో కాలం వెళ్లదీస్తున్నారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై అటు అధికారులు, ఇటు కాంట్రాక్టర్ ఎవరి రీతిలో వారు కారణాలు చెప్పుకుంటూ సమర్థించుకుంటున్నారు. గూడూరు మండలంలోని బొల్లెపెల్లి గ్రామ రైతులకు సంబంధించిన ఈ వ్యథ ఏమిటో తెలుసుకుందాం. గ్రామంలో సుమారు వెయ్యి మంది రైతులు తమ పంట పొలాలకు సాగు నీరుగా పక్కనే ఉన్న పాకాల వాగు నీటిని ఉపయోగించుకోవాలన్న ఆశతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉనప్పుడే ఎత్తిపోతల పథకం కొరకు ప్రయత్నాలు ప్రారంభించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించి టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులు తమ ప్రయత్నాన్ని మరింత గట్టిగా ముందుకు తీసుకుపోయారు. స్థానిక నాయకుల సహాయ సహకారాలతో అప్పటి నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు వెంట పడి విజయం సాధించారు. ఐదేళ్ల సుధీర్ఘ ప్రయత్నం తర్వాత ఎత్తిపోతల పథకం బొల్లెపెల్లి రైతులను వరించింది. రైతులు సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారుల ద్వారా రూపొందించిన నివేదిక ఆధారంగా మొత్తం 1563 ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు తెలంగాణ నీటిపారుదల అభివృద్ధి సంస్థ ద్వారా రూ.20.13 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. కాగా పథకం మంజూరై నాలుగేళ్లు కావస్తున్నా పనులు మాత్రం ఇంకా పూర్తి కాలేదు. ఫలితంగా ఈ పథకం ద్వారా లబ్ధి పొందనున్న 995 మంది రైతులకు ఎప్పటికప్పుడు ఎదురుచూపులు తప్పడం లేదు. ఇందులో 800 మందికి పైగా గిరిజన, దళిత, బిసి వర్గాలకు చెందిన రైతాంగమే ఉండడం గమనార్హం.

**జాడలేని విద్యుత్ లైన్...**

ఎత్తిపోతల పథకానికి సంబంధించిన నిర్మాణ పనులు ఒకవైపు ప్రగతిలో ఉన్నప్పటికీ దాని నిర్వహణకు అవసరమైన విద్యుత్ లైన్ నిర్మాణ పనులకు ఇంకా మోక్షం లేకుండా పోయింది. ఈ పథకం ద్వారా పారకం జరగాల్సిన వ్యవసాయ భూముల కొరకు దాదాపు 8 కిలోమీటర్ల నిడివితో ఏర్పాటు చేస్తున్న పైపులైన్స్ నిర్వహించాల్సి ఉండగా ఇందు కొరకు భారీ విద్యుత్ మోటార్లను ఉపయోగించాల్సి ఉంది. వాటి నిర్వహణ వినియోగానికి సరపడా అవసరమైన విద్యుత్ సరఫరా కొరకు ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందు కొరకు ఇంజనీరింగ్‌శాఖ అధికారులు అందజేసిన ప్రతిపాదనల ప్రకారం సుమారు 39 విద్యుత్ పోల్స్‌తో మండలంలోని దామరవంచ విద్యుత్ సబ్‌స్టేషన్ నుండి విద్యుత్‌లైన్ ఏర్పాటు ఆవశ్యకతను గుర్తించారు. దీని నిర్మాణానికి అవసరమైన మొత్తానికి విద్యుత్‌శాఖ నుండి రెండేళ్ల క్రితమే లైన్‌ఎస్టిమేషన్లు అందజేసి డిపాజిట్లు కట్టేందుకు డిమాండ్ నోటీసులు కూడా జారీ చేసినట్లు స్థానిక విద్యుత్ అధికారుల ద్వారా తెలిసింది. కాగా అటు డిపాజిట్ చెల్లించడం కానీ, విద్యుత్ లైన్ పనులు ప్రారంభించడం కానీ నేటి వరకు చేపట్టలేదని తెలుస్తున్నది.

**పనులకు అడ్డంకిగా గ్యాస్‌పైప్‌లైన్....**

ఎత్తిపోతల పథకం నిర్మాణ పనుల్లో భాగంగా ఇప్పటి వరకు గ్రామ శివారులో ఒక చోట డిస్ట్రిబ్యూషన్ పాయింట్‌ను నిర్మించి పైపులైన్లను కూడా కొన్ని వ్యవసాయ భూములకు విస్తరించారు. ప్రస్తుతం వాగు ఒడ్డున లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్వహణకు అవసరమైన పవర్‌హౌజ్ నిర్మాణ దశలో ఉంది. ఈ నిర్మాణాలకు చాలా వరు వాగు ఇసుకనే వాడుతుండడం గమనార్హం. బొల్లెపెల్లి నుండి రాజన్‌పల్లి రూట్‌లో ఉన్న పంట పొలాలకు, గ్రామ శివారులోని చెరువుకు లిఫ్ట్ నీటి పారకానికి అవసరమైన పైపులైన్స్ నిర్మాణం పనులకే ఆటంకం ఏర్పడిందని రైతులు తెలిపారు. ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం కాక మునుపే ఈ భూముల నుండి గ్యాస్‌పైపు లైన్ నిర్మాణం జరిగిన క్రమంలో ఎత్తిపోతల పైపులైన్ నిర్మాణ పనులు ముందుకు సాగని పరిస్థితి నెలకొని ఉంది. గ్యాస్‌పైప్ లైన్‌కు సంబంధించిన వారు సాగునీటి పైపుల నిర్మాణానికి అభ్యంతరం వ్యక్తం చేసిన క్రమంలో ఇటువైపు లిఫ్ట్ పైపులైన్ పనులు నిలిచిపోయాయి. ఈ వ్యవహారాన్ని ఓ కొలిక్కి తెచ్చేందుకు శాఖాపరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు సమాచారం. ఈ అభ్యంతరాన్ని పక్కన పెడితే మిగతా పనులనైనా వేగవంతం చేసి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. కాగా ఎత్తిపోతల పథకం నిర్మాణ క్రమంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించుకునే దిశగా చర్యలు చేపడతామని, విద్యుత్‌లైన్ నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తామని నీటిపారుదలశాఖ డిఇఇ ఉపేందర్ తెలిపారు.

# రైతుల కంట్లో..



**ఖానాపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

కష్టమో నష్టమో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైతులు పంటను నూర్పి తేమ శేతం వచ్చే కొరకు దాన్యాన్ని ఆరబోశారు. భగీరథ పైప్ లీకేజీతో నీళ్ల పెద్ద ఎత్తున రావడంతో ధాన్యం కనుమరుగు డ్రైనేజి పాలైన సంఘటన మండల కేంద్రంలో గురువారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఖరీఫ్ సీజన్‌లో పాఖాల ఆయకట్టు రైతులు పెద్ద మొత్తంలో వరి సాగు చేస్తుంటారు. ధాన్యం ఆరబోయడానికి కూడా స్థలం లేనంతగా వరి ధాన్యం మండల కేంద్రంలో సాగవుతుంది. మండల కేంద్రంలోని రైతులు దాదాపుగా రహదారికి ఇరుపక్కలనే ఆరబోస్తూ తేమ శాతం వచ్చేలా చేస్తూ ఉంటారు. ప్రతి సంవత్సరం కూడా ఈ విధంగానే చేస్తుంటారు. ఈ సంవత్సరం కూడా తమ ధాన్యాన్ని ఈ ప్రదేశంలో ఆరపోసి తేమశాతం వచ్చాక అమ్ముదామని అనుకున్నారు. కాని వారి ఆశల మీద నీళ్లు చల్లినట్లు భగీరథ పైప్ లీకేజితో వరి ధాన్యం మొత్తం దాపుగా 12 ఎకరాల ధాన్యం తడిచి కొట్టుకొని పోయి డ్రైనేజి పాలయింది. మండల కేంద్రానికి చెందిన ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి ఆరు ఎకరాల ధాన్యం, చూడి ప్రతాప్‌రెడ్డి రెండున్నర ఎకరాల ధాన్యం, వెంపర్ల సందీప్ రెండున్నర ఎకరాల ధాన్యం, కామిశెట్టి గాంధీ, ఎకరం ధాన్యం మొత్తం భగీరథ నీటి లీకేజీతో ధాన్యం మొత్తం కొట్టుకొని పోవడంతో రైతులు చేసేదేమి లేక చూస్తుండిపోయారు. పోయిన సంవత్సరం కూడా ప్రకృతి వల్ల ధాన్యం కొట్టుకొని పోయిందని ఈ సంవత్సరం ఏ వర్షం లేకపోయినా భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన చోటుచేసుకుందని రైతులు ఆరోపించారు.

**రైతుల రాస్తారోకో....**

రైతుల ధాన్యం కొట్టుకొని పోవడంతో మిషన్‌భగీరథ అధికారులే దీనికి బాధ్యత వహించి తమకు నష్టపరిహారం చెల్లించాలని రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకోకు పలువురు రైతులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం తెలిపాయి. రైతులకు జరిగిన అన్యాయానికి తగు నష్టపరిహారం చెల్లించేలా చూస్తామని సంబందిత అధికారులకు తెలియజేయడంతో రైతులు రాస్తారోకోలు విరమింప చేశారు.

**రైతులను పరామర్శించిన పలువురు నాయకులు....**

చేతికి వచ్చిన పంట ధాన్యం డ్రైనేజి పాలు అవ్వడంతో రైతుల ఆవేదన వర్ణనాతీతంగా ఉంటుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. తమకు జరిగిన పంట నష్టాన్ని మిషన్‌భగీరథ అధికారులు పూర్తి బాధ్యత వహించాలని తమకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు రైతులను పరామర్శించి తమకు ఖచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తామని మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ రోజు ఈ సంఘటన చోటు చేసుకుందని అన్నారు. ఎక్కడో ఒక చోట ప్రతి రోజు భగీరథ నీల్లు లేకేజి అవ్వడం జరుగుతుందని అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సాంకేతిక పరిజ్ఞానం లేకుండా అధికారులు ఇష్టానుసారం ప్రవర్తించడం వల్లే ఈ రోజు ఈ సంఘటన జరిగిందని అన్నారు. పెద్ద పెద్ద గోతులు తీయడం, వాటిని పూడ్చటం మరిచిపోయి లాంటివి చేస్తూ పలువురి ప్రాణాలకు ముప్పు తెస్తున్నా కూడా మిషన్ భగీరథ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా దీనికి బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకొని రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని పలువురు డిమాండ్ చేశారు.



## ఏజెన్సీలో మావోల కరపత్రాల కలకలం!

(మొదటి పేజీ తరువాయి..)

ఆ కరపత్రాలలో రాష్ట్ర కమిటీ పేరుతో తెరాస, కాంగ్రెస్, మరో ప్రతిపక్ష పార్టీకి చెందిన రాజకీయ నాయకులను హెచ్చరిస్తూ పద్దతులు మార్చుకోవడం లేదని, ప్రజాకోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా ప్రజాసమస్యలను పక్కన పెట్టి లంపెండ్లుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా కాలానికి మావోయిస్టు పార్టీ పేరున కరపత్రాలు పడడం, పలు రాజకీయ పార్టీలో గుబులు రేపింది. అంతేకాకుండా గత ఏడాది క్రితం ఇదే డిశంబర్ నెలలో రోడ్డు వెంబడి కరపత్రాలు వేశారు. మరుసటి ఏడాదికి రాజకీయ నాయకుల పేర్లతో కరపత్రాలు వెలబడం చెమటలు పట్టిస్తుంది.

**తెరాస, కాంగ్రెస్, మరోక పార్టీ నాయకులకు ప్రజాకోర్టులో శిక్ష తప్పదు**

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లాలోని పలు మండలాలకు చెందిన రాజకీయ నాయకులకు ప్రజాకోర్టులో శిక్ష తప్పదని మావోయిస్టు పార్టీ హెచ్చరించింది. ఈ క్రమంలో తాడ్వాయికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బొల్లు దేవేందర్, అరెం లచ్చుపటేల్, తెరాసకు చెందిన ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య, ఏటూరునాగారంకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఇర్సావట్ల వెంకన్న, బోదెబోయిన బుచ్చయ్య, రామకృష్ణారెడ్డి, కావిరి అర్జున్, దారుణాలకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేస్తున్నారని, ఇసుక క్వారీల పేరుతో దందాలు చేస్తున్నారని మండిపడ్డారు. క్వారీ కమిటీల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, పలు దఫాలుగా హెచ్చరించాం .. అయినా పద్దతులు మార్చుకోలేదు. ఇప్పటికైనా ఈ వ్యవహారాలు మానుకుని ప్రజాసమస్యలను పరిష్కరించాలని అన్నారు. లక్షలాది రూపాయలను వసూలు చేస్తూ ఇసుక సొసైటీల వద్ద దగా చేయడం డీసీవోతో చేతులు కలపడం నయా నయీం గ్యాంగ్ వల్లనే అవతారం ఎత్తారని ధ్వజమెత్తారు.

**డీసీవో అవినీతి బాగోతాన్ని ఆటకట్టిస్తాం**

డీసీవో రాజకీయ నాయకులతో చేతులు కలిపి కోట్లకు పడగలెత్తాడని, ఆయన వ్యవహరిస్తున్న అవినీతి బాగోతాన్ని ఆటకట్టిస్తామని మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ హెచ్చరించింది. అవినీతి పరులను అందలమెక్కిస్తూ న్యాయంగా పనిచేసే వాళ్ళకు అణగతొక్కుతున్నారని ఆరోపించారు. ములుగు జిల్లాల్లో ఆయన వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పటికి తనకేమి కాదంటూ చెలాయిస్తున్నాడని ఆరోపించారు. తన కింద పనిచేస్తున్న వాళ్ళను తొలగిస్తూ అక్రమ పద్దతిలో అడ్డదారుల్లో వ్యవహరించే వారితో చేతులు కలపడం పరిపాటిగా మారిందని అన్నారు. ఇప్పటికైనా లంచగొండి వ్యవహారాన్ని మానుకుని ప్రజాసమస్యలను పరిష్కరించే దిశగా పాటుపడితే బాగుంటుందని అన్నారు.

**మావోయిస్టుల కరపత్రం సవాల్‌గా మారే ..**

ఏజెన్సీ ప్రాంతంలో మావోయిస్టులు వేసిన కరపత్రాలు సవాల్‌గా మారాయి. ఏడాదికాలానికి కరపత్రాలు పడడం వివిధ రాజకీయపార్టీ నాయకుల్లో చెమటలు పడుతున్నాయి. అంతేకాకుండా ఆదివాసీలు సాగుచేసుకుంటున్న పోడు భూములకు సర్వేను సక్రమంగా నిర్వహించి ఆదివాసీలకు అన్యాయం చేయాలని సూచించడం, అడ్డదారుల్లో వ్యవహరించి సాగుభూమిలో లేని వాళ్లను హక్కుపత్రాల జాబితాలో పేర్లు వెల్లడించినట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఖాయ కష్టం చేస్తున్న ఆదివాసీలకు అధికారులు అన్యాయం చేస్తే సహించబోమని అన్నారు.

## భవన నిర్మాణం కార్మిక సంఘం మండల

**టేకుమట్ల, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా రామ్ రామ్ చందర్ ఎన్నికైనట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చెన్నూరు రమేష్ తెలిపారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో టౌన్ అధ్యక్షుడు ఎండి రబ్బాని అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కార్యదర్శి చెన్నూరు రమేష్ హాజరై నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అసెంబ్లీలో కార్మికులందరికి ద్విచక్ర వాహనాలు ఇస్తామని చేసిన వాగ్ధనం నేటికి నెరనేరలేదని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# షర్మిల తీరు పట్ల వాఖ్యలపై గవర్నర్ స్పందించాలి

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల తన పాదయాత్రలో చేసిన వాఖ్యలపై రాష్ట్ర గవర్నర్ తమళిసై స్పందించాల్సిన అవసరం ఉందని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల నర్సంపేటలో వైఎస్ షర్మిల పాదయాత్ర సందర్భంలో వ్యక్తిగత దూషణలు చేయడం వల్ల టిఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారని ఇట్టి విషయమై తిరిగి షర్మిల గవర్నర్‌ను కలువడం విడ్డూరంగా ఉందన్నారు. గవర్నర్ షర్మిల ప్రసంగాలను పరిశీలించి స్పందిస్తే బాగుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అఫ్ఘనిస్థాన్ పోల్చడం సరికాదని గవర్నర్ తెలంగాణలో ఉన్నారా అఫ్ఘనిస్తాన్‌లో ఉన్నారా అని ప్రశ్నించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి కేసిఆర్‌ను ఒక తాలిబాన్‌లాగా పోల్చడాన్ని ఒక రాష్ట్ర గవర్నర్‌గా సమర్థిస్తున్నారా అని ప్రశ్నించారు. షర్మిలకు పెదవి పైన అయిన గాయం ఒక్క రోజులోనే ఎలా మానిపోతుందని ఆమె ఏ డాక్టర్ దగ్గర ట్రీట్మెంట్ చేయించుకుందో ప్రజలకు తెలుపాలన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు మానుకొని రెచ్చగొట్టే వాఖ్యలు వ్యక్తిగత విషయాలు మాట్లాడకుండా ప్రజా సమస్యలపై పాదయాత్రలు చేసుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదని అన్నారు. ఈ సమావేశంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మాజీ ఎంపిపి నల్లా మనోహర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల సాధన కోసం ఉద్యమించాలి

దుగ్గొండి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



భవన నిర్మాణ కార్మికులు హక్కుల సాధన కోసం చేయి చేయి కలిపి నిరంతరం పోరాటాలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బొల్ల కుమురయ్య అన్నారు. మండల కేంద్రంలో గురువారం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ రూపాయలు ఐదు వేలు ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డు ఉన్న వారందరికి సైకిల్ మోటర్ ఇవ్వాలన్నారు. ప్రసవానికి ఒక లక్షకు పెంచాలన్నారు. సహజ మరణానికి రూపాయలు ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. భవణ నిర్మాణ నూతన గ్రామ కమిటీ అద్యక్షులు మొగిళి, ప్రధాన కార్యదర్శిగా రమేష్, కోశాధికారి చిరంజీవి, తప్పెట రమేష్, ఉపాధ్యక్షులు పులి రవి, ప్రధాన కార్యదర్శి మంచాల రాజేందర్, కమిటీ సభ్యులుగా దాసరి రవీందర్, పెంచాల రమేష్, మంగ కుమారస్వామి, తప్పెట రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ సంపత్, మహేందర్‌లు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ మహిళా కళాశాలలో ర్యాలీ

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 ప్రభాతవార్త :




ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా యూనివర్శిటీ మహిళా కళాశాల సుబేదారిలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె.కవిత తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్ఎల్ సౌజన్య మాట్లాడుతూ ఎయిడ్స్ రమిత సమాజంకోసం యువత అవగాహనతో మెలగాలని, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులపట్ల వివక్షచూపకూడదని హితవు పలికారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బోధనేతర సిబ్బంది రమేష్, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## గండ్ర సత్యనారాయణ పరామర్శ

శాయంపేట, డిసెంబరు 1 ప్రభాతవార్త :

మండలంలోని పెద్దకొడెపాక గ్రామానికి చెందిన మార్క లక్ష్మీ హన్మకొండలోని అమృత ఆస్పత్రిలో చికిత్సపొందుతుండగా విషయం తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ఆసపత్రికివెళ్లి వారిని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. గండ్ర సత్యనారాయణ వెంట కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేత యండి.చోటు ఉన్నారు.

## న్యాయవాదిపై జరిగిన దాడికి నిరసనగా విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త



హైదరాబాద్‌లో సిటీ సివిల్ కోర్టులో న్యాయవాది సయ్యద్ యాకుబ్ జాన్ కోర్టు వజదులు నిర్వహిస్తుండగా కొందరు దుండగులు హత్యాయత్న ప్రయత్నం చేసారని అట్టి సంఘటనను కండిస్తూ నర్సంపేట కోర్టులో న్యాయవాదులు కోర్టు విదులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్ యాదవ్ మాట్లాడుతూ కక్షిదారుల హక్కుల కోసం పనిచేస్తున్న న్యావాదులపై ఎదుటి పార్టీ కక్షపెంచుకొని దాడులు చేయడం చాలా దారుణం అని ఇట్టి సంఘటన న్యాయవ్యవస్థపై దాడిగా అభివర్ణిస్తూ అందరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులుతండా సారంగపాణి అంబటి శ్రీనివాస్, షేక్ రహిముద్దీన్, కొడిదెల సంజయ్‌కుమార్, రాళ్లబండి లక్ష్మీనారాయణ, దొంతి సాంబయ్య, నారగోని రమేష్, పుట్టపాక రవి, మోటూరి రవి, సిలువేరు కిరణ్‌కుమార్, నాగుల రమేష్, పొనుగోటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కట్నంవేధింపులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య

శాయంపేట, డిసెంబరు 1 ప్రభాతవార్త :



అదనపు కట్నం వేధింపులు తట్టుకోలేక ఓ వివాహిత మహిళ ఆత్మహత్యా యత్నానికి పాల్పడి చికిత్సపొందుతూ మృతిచెందింది. సంఘటనకు సంబంధించి మృతురాలు తండ్రి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. జోగంపల్లి గ్రామానికి చెందిన కౌటం ప్రభాకర్‌కు ఇద్దరు కుమార్తెలు కాగా, చిన్నకుమార్తె అనూషను పరకాల మండలం లక్ష్మీపురం గ్రామానికిచెందిన పల్లబోయిన ధర్మతేజ అనే అతనికి కట్నకానుకలు ఇచ్చి ఏడునెలల క్రితం వివాహం చేశారన్నారు. కాగా, ఒకనెల సంసారం సజావుగానే సాగిందని తరువాత నుంచి అనూష భర్త ధర్మతేజ, అత్త పల్లబోయిన అన్నపూర్ణ, మామ సాంబయ్య, ఆడబిడ్డలు రేవతి, గౌతమి, మరిది సుధీర్‌కుమార్ అనే ఆరుగురు వ్యక్తులు అనూషను కట్నం తేవాలని మానసికంగా, శారీరకంగా వేధించగా ఈవిషయంలో పెద్దమనుషులు ధర్మతేజను వారి కుటుంబ సభ్యులను కూడా మందలించారని తెలిపారు. అయినాకూడా వారిలో ఎలాంటి మార్పు రాక తిరిగి అదనపు కట్నంకోసం వేధిస్తూ శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పెడుతుండగా తన కూతురును రెండునెలల క్రితం జోగంపల్లికి తీసుకుని వచ్చినట్లు తిరిగి తన భర్త జోగంపల్లికి వచ్చి ఫోన్లు చేస్తూ అనూషను వేధించగా వారి వేధింపులు తట్టుకోలేక నవంబరు 22వ తేదీ సాయంత్రం ఇంట్లో ఎవరూ లేనిసమయంలో పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స నిమిత్తం హన్మకొండ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కాగా, చికిత్సపొందుతూ గురువారం ఉదయం మృతిచెందినట్లు మృతురాలు తండ్రి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు పై ఆరుగురు వ్యక్తులపై శాయంపేట ఎస్ఐ కేసునమోదు చేయగా, పరకాల ఏసీపీ శివరామయ్య దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## డేంజర్ జోన్‌లుగా మూలమలుపులు

### -సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు

నల్లబెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త



మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారుల మూలమలుపులు డేంజర్ జోన్లుగా ఉండటంతో తరుచు ప్రమాదాలకు అడ్డాలుగా ఉంటున్నాయని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని లెంకాలపల్లి, నందిగామ, రంగాపూర్ శనిగరం నుంచి ముచ్చింపుల గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారితో పాటు కన్నారావుపేట గోవిందాపూర్ గ్రామం నుండి మేడపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో సైతం మూల మలుపులు ఉండటంతో పాటు చెట్లు గుబురుగా ఏపుగా పెరిగి రహదారి మూలమలుపులు కనపడకపోవడంతో రాత్రి వేళ పగటి వేళ వాహనదారులు తరుచూ ప్రమాధాలకు గురవుతున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది ఈ ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోగా మరికొంత మంది తీవ్ర గాయాలై మంచానికి పరిమితమైన సంఘటనలు పలుమార్లు చోటు చేసుకుంటున్నాయి. ఇలాంటి ప్రమాదాలు తరుచు జరుగుతున్నప్పటికి దీనిపై సంబందిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ ప్రమాదాలు జరగకుండా అరికట్టేందుకు సంబందిత పంచాయతీరాజ్ శాఖ అధికారులు మూల మలుపుల వద్ద ఏపుగా పెరిగిన చెట్లను తొలగించడంతో పాటు సూచికా బోర్డును ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు కోరారు.

## బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్రను విజయవంతం చేయాలి

### -బీసీ విద్యార్థిసంఘం ఇన్‌చార్జి ఆరేగంటి నాగరాజుగౌడ్

నయీమ్‌నగర్, డిసెంబరు 1 ప్రభాతవార్త :



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పిలుపుమేరకు ఈనెల 2(శుక్రవారం) నుంచి బీసీ విద్యార్థి యువజన పోరుయాత్ర పాల మూరు నుంచి పట్నం వరకు 33జిల్లాలు 80నియోజక వర్గాలలో కొనసాగుతుందని బీసీ విద్యార్థి సంఘం ఇన్‌చార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ విద్యార్థి యువ జనులపై చూపెడుతున్న వివక్షపై బీసీ విద్యార్థులలో యువకులలో చైతన్యాన్ని తీసుకరావడం కోసం ఏవిధంగా బీసీ సమాజానికి అన్యాయం చేస్తున్నారో ప్రతి వాడలో ప్రతి జిల్లాలో తిరుగుతూ బీసీ సమాజాన్ని చైతన్యం చేస్తూ బీసీ సమాజానికి విద్యార్థులకుజరుగుతున్న నష్టాన్ని వివరిస్తూ కేంద్ర రాష్ట్రప్రభుత్వాలకు బుద్ధిచెప్పడం కోసం బీసీలకు ప్రైవేట్ యూనివర్శిటీలలో రిజర్వేషన్లు లేవని, గురుకుల పాఠశాలలు, కళాశాలకు సరియైన భవనాలు లేవని, అలాగే పేద పిల్లల మెస్‌చార్జీలు పెంచలేదన్నారు. అన్ని వర్గాలకు రిజర్వేషన్లు పెంచారు గానీ బీసీలు ఏం పాపం చేశారని పెంచడం లేదని ఈ దేశంలో 60శాతం బీసీలు ఉంటే 27శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు కూడా రిజర్వేషన్లు పెంచాలని అనే డిమాండ్ కోసం ఈ పోరుయాత్ర ప్రారంభమవుతుందని, ఈ యాత్రలో పెద్దసంఖ్యలో విద్యార్థులు, యువకులు, బీసీ సమాజం పాల్గొని పెద్దఎత్తున విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# పరకాల వార్త

# రైతులకు చెక్‌ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో గురువారం పీఏసిఎస్ ఆద్వర్యంలో 20 మంది రైతులకు రూ. 20 లక్షల విలువైన చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. నాడు ఎరువుల కోసం రైతులు బారులుగా నిలబడ్డారని, నేడు సీఎం కేసిఆర్ పాలనలో అటువంటి పరిస్థితి లేకుండా పోయి ందని అన్నారు. రైతులకు రైతు వేదికలను ఏర్పాటు చేయటంతో పాటు రైతు బంధు, భీమా సౌకర్యం కల్పిఁచటం జరిగిందని వెల్లడిఁచారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణ సిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్ బద్ది సమ్మయ్య, పీఏసిఎస్ చైర్మన్ మేకల



సంపత్ కుమార్, నాయకులు సెగ్గెం సిద్దూ, రాజేష్ పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్యకు ఘనంగా నివాళులు



**భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రలోని అంబేద్కర్ సెంటర్ వద్ద గురువారం అమరవీరుడు పోలీస్ కిష్టయ్యకు ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంకు ముదిరాజ్ మహాసభ జిల్లా అద్యక్షుడు జోరుక సదయ్య అద్యక్షత వహించగా భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య అమరత్వం తెలంగాణ ప్రజానికాన్ని దిగ్భ్రాంతికి గురిచేసినప్పటికి అతని మరణం వల్ల కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మార్గం సుగమం చేయటం జరిగిందని అన్నారు. వారి కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల రాజమౌళి, ప్రచార కార్యదర్శి చిలుకల పాణి, నాయకులు చింతల రమేష్, సాదమల్లయ్య, మారబోయిన ధనుంజయ, బోయిని సాంబయ్య, మొగిలి, దానవేన రమేష్, బంటు రమేష్, దానవేన రాములు తదితరులు పాల్గొన్నారు.

## రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్ పంపిణీ



**చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన రాజబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. టిఆర్ఎస్ పార్టీ క్రీయాశీలక సభ్యత్వం కలిగిన రాజబాబు కుటుంబానికి మంజూరైన రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రత్యేక చొరవ కనబరిచి ఇన్సూరెన్స్ మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పుట్టపాక మహేందర్, ఎంపిటీసీ జంబల తిరుపతి, ఉపసర్పంచ్ చాడ ఆనంద్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, రవి, స్వామిదాస్, భూపతి, చిరంజీవి, ఫైడయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 3న మహా అన్నదాన కార్యక్రమం

**భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

భూపాలపల్లి పట్టణంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆలయ కమిటీ గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 8వ వార్షికోత్సవంను పురస్కరించుకొని ఆలయంలో శ్రీ సాయినాధునికి ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించటంతో పాటు సాయంత్రం విశేష పల్లకి సేవ, ఊరేగింపు మహోత్సవం నిర్వహిస్తారని, మద్యాహ్నం 12.30 గంటలకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు.

## జిల్లా గ్రంధాలయంకు పుస్తకాల బహుకరణ



**భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయంకు హైదరాబాద్‌లోని హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధి ప్రభుదాసా బుక్స్, మౌళిక సదూపాయాలను కల్పించుటకు ముందుకు వచ్చారని చైర్మన్ బుర్ర రమేష్ తెలిపారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని లక్ష్మివెంకటేశ్వరస్వామి గోల్డెన్ టెంపుల్ హరే కృష్ణ మూమెంట్ ప్రతినిధిని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ మర్యాద పూర్వకంగా కలసి గ్రంధాలయం అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జీఎంఆర్ఎం ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గండ్ర గౌతంరెడ్డి ప్రజలకు, నిరుద్యోగులకు అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందున వారు సుఖ సంతోషాలతో ఉండాలని కృష్ణ భగవాన్‌ను కోరుకుంటున్నట్లు ప్రభుదాసా వెల్లడించారు.

## ఉత్తమ వైద్య సేవలకు గుర్తింపు




**మొగుళ్ళపల్లి, డిసెంబర్01, ప్రభాతవార్తః**

ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డా.బి.జయపాల్ ప్రజలకు అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలు, ప్రభుత్వం ప్రవేశ పెట్టే ఆరోగ్య కార్యక్రమా లు, వివిద అంశాలలో ఉత్తమ సేవలందించినందుకు గాను ప్రంపంచ ఎయిడ్స్ దినో త్సవం డే సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన సమావే శంలో జిల్లా వైద్యాదికారి డా. శ్రీరామ్ చేతుల మీదుగా గురువారం ఉత్తమ వైద్యాదికారిగా అవార్డు అందుకున్నారు. సందర్బంగా పిహెచ్‌సి సిబ్బంది అబినందనలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన దేవేందర్ గౌడ్



**గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

మండలకేంద్రానికి చెం దిన కందికొండ వెంకటేశ్వర్లు లబ్దిఆరుడికి అనారోగ్యం నిమిత్తం వచ్చిన టువంటి సిఎం ఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే గండ్ర ఆదేశాల మేరకు సర్పంచ్ దేవేందర్ గౌడ్ లబ్దిదా ఉరునికి గురు వారం అందజేవారు. ఈకార్య క్రమంలో ఉపసర్పంచ్ పోతర్ల అశోక్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షుడు బోయిన సాంభయ్య, పల్నాటి రాజు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగుల నిరసన



**భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా నర్సంపేట మున్సి పాలిటి టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న సునిల్‌పై 11వ వార్డు కౌన్సిలర్ భర్త పెండెం రామనాథ్ దుర్భాషలాడుతూ కులం పేరుతో దూషించినందుకు నిరసనగా గురువారం భూపాలపల్లి మున్సిపల్ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పూజారి అవినాష్, ఏఈ రోజారాణి, మేనేజర్ స్వామి, మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

## పది లీటర్ల గుడుంబా పట్టివేత : కేసు నమోదు

**చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

మండలంలోని జడల్‌పేట గ్రామ శివారు భీష్మనగర్‌కు చెందిన ముదురుకోళ్ల వెంకటమ్మ అనే మహిళ నిషేధిత గుడుంబా తరలిస్తుండగా పట్టుకొని 10లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కృష్ణప్రసాద్ తెలిపారు. జడల్‌పేట మూలమలుపు వద్ద పోలీస్ సిబ్బంది తనిఖీలు చేస్తుండగా వెంకటమ్మ వద్ద గుడుంబాను లభించినట్లు ఎస్ఐ తెలిపారు. బాను స్వాధీనం చేసుకుని ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కోన్నారు.

# తెలంగాణ పాదయాత్ర పేరుతో విద్రోహ యాత్ర చేస్తుంది

**-రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్**

**- రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై 'తల్లిని చంపి బిడ్డను వేరు చేస్తారన్న వాఖ్యానించిన బిజెపి' తెలంగాణ పాదయాత్ర పేరుతో విద్రోహ యాత్ర చేస్తుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్లు పాల్గొని మీడియాను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం నియోజకవర్గ తెరాస శ్రేణుల ఆధ్వర్యంలో మున్సిపాలిటీ స్ఫూర్తి చిహ్నం నుండి ఆదాలత్ అమరవీరుల స్థూపం వరకు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీలో చీఫ విప్ వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ జెండాను ఊపి ప్రారంభించారు. అమరవీరుల స్థూపం వరకు సాగిన బైక్ ర్యాలీలో చీఫ్‌విప్ అధ్యంతం పాల్గొని శ్రేణులను ఉత్సాహపరుస్తూ అమరవీరుల స్థూపాన్ని చేరుకొని స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేసిఆర్ అమరణ దీక్షకు స్ఫూర్తిగా 13 ఏండ్లుగా దీక్షా దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అమరవీరుల సాక్షిగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి చిహ్నంగా బైక్ ర్యాలీని ఇంతర స్ఫూర్తివంతంగా నిర్వహించి అమరవీరులకు నివాళ్లర్పించిన తెరాస కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమ చరిత్రను స్ఫూరించుకోవడం దీక్షా దివాస్ పేరిట




ఆలోచింపదగిన కార్యక్రమాలు నిర్వహించడం అభినందించదగిన విషయమన్నారు. నవంబర్ 29న కేసిఆర్ అమరణ నిరాహారదీక్షకు దిగితే రాష్ట్రం మొత్తం చిన్న పెద్ద, ముసలి ముతుక తేడా లేకుండా ఏకత్రాటిపైకి వచ్చి తెలంగాణ అని గర్జించడంతో ఆనాడు యూపిఏ అధ్యక్షురాలు సోనియాగాంధీ తన జన్మదిన కానుకగా డిసెంబర్ 9న తెలంగాణ ప్రకటించినట్టే ప్రకటించి నిర్ణయాన్ని మళ్లీ వెనక్కి తీసుకున్న పరిణామాలు మన కండ్ల ముందు ఉన్నాయన్నారు. తెలంగాణ ఉద్యమం ఒక చరిత్ర అయితే ఆ చరిత్రకు తార్కణం నేటి తెలంగాణ రాష్ట్రం.. తెలంగాణ రాష్ట్రానికి అనేక ఆంధ్ర పాలకులు మోకాలడ్డేస్తే... వారి కుట్రలను, కుతంత్రాలను తెలంగాణ సమాజం అద్భుతమైన రీతిలో తిప్పకొట్టిన సందర్భాలు మన కండ్ల ముందు కోకొల్లలుగా ఉన్నాయని వినోద్‌కుమార్ గుర్తు చేశారు.

**చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ....**

కేసిఆర్ ఆమరణ నిరాహార దీక్షకు వెళ్తుంటే అరెస్టు చేసి ఖమ్మం జైలుకు తరలిస్తుండగా అడుగాడుగన అగ్గిరవ్వై ఉమ్మడి పాలకులపై విరచుకబడిన ఓరుగల్లు నివేదికపై ఆనాటి అమర స్మృతులను గుర్తు చేసుకుంటూ నవంబర్ 29 నుండి దీక్షా దివాస్ శిబిరంలో ప్రారంభమై 11 రోజుల పాటు పలు కార్యక్రమాలు నిర్వహించి డిసెంబర్ 9న కేసిఆర్ అమరణ దీక్షకు పునరాంకిత సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ్‌రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పార్టీ కమిటీల కార్యవర్గ సభ్యులు, విద్యార్థి



నాయకులు మహిళలు, అశేష తెరాస కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర రైతు రుణవిమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ కమిటీల కార్యవర్గ సభ్యులు, విద్యార్థి నాయకులు, మహిళలు, అశేష తెరాస కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఎయిడ్స్ నియంత్రణ అవగాహన ర్యాలీ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 ప్రభాతవార్త :*




హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎయిడ్స్ నియంత్రణ అవగాహన ర్యాలీని హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయం వరకు నిర్వహించారు. ముందుగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య విద్యార్థులచే ఎయిడ్స్ నియంత్రణ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిష్టర్ కిష్టయ్య, ఎన్‌ఎస్‌ఎస్ అధ్యాపకులు డాక్టర్ కనకయ్య, శ్రీదేవి, చందులాల్, శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-ఎయిడ్స్ నియంత్రణపై ర్యాలీనిర్వహించిన ఎన్‌సీసీ ఎయిడ్‌స్క్వాడ్రాన్..:**

4వ తెలంగాణ ఎయిర్ స్క్వాడ్రాన్ ఎన్‌సీసీ వరంగల్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై ర్యాలీ నిర్వహించారు. వరంగల్ గ్రూప్ వివిధ బెటాలియన్ నుంచి 163క్యాడేట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్స్, ఆర్ట్స్ కళాశాల ఆఫీసర్ డాక్టర్ బి.ప్రసాద్, ఇతర సిబ్బందితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీనివాస రైస్‌మిల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

*శాయంపేట, డిసెంబరు 1 ప్రభాతవార్త :*





తహార్‌పూర్ గ్రామస్థుల కథనం ప్రకారం.. గూడెప్పాడు పరకాల రహదారిపై తహరాపూర్ గ్రామంలో రోడ్డుపక్కనే అనుకుని ఉన్న శ్రీ శ్రీనివాసన్ ఇండస్ట్రియల్ కన్‌స్ట్రక్షన్స్ రైస్‌మిల్ వలన తహోరపూర్ గ్రామ ప్రజలు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దాని నుంచి వెలువడే ఉనుక, డస్ట్ బైక్‌పై వెళ్లే ప్రయాణీకుల కళ్లలోపడి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఆ దుమ్ము ధూళీ పడి పంటపొలాలు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపక్కనే అనుకుని ఉన్న శ్రీశ్రీనివాస ఇండస్ట్రియల్ రైస్‌మిల్‌పై తక్షణమే మూసివేయాలని తహోరపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కేయూ చరిత్ర విభాగ పరిశోధకుడు ధరావత్ వెంకన్నకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 ప్రభాతవార్త :*

కేయూ చరిత్ర విభాగ పరిశోధకుడు ధరావత్ వెంకన్నకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ధరావత్ వెంకన్న దిగవర్నమెంట్ పాలసిస్ ఆన్ ట్రైబల్ డెవలప్‌మెంట్



అండ్ థైర్ ఇంపాక్ట్ ఆన్ ది సోసియో ఎకనామిక్ లైఫ్ ఆఫ్ ది ట్రైబల్స్ ఆఫ్ తెలంగాణ ఎ స్టడీ అనే అంశంపై విభాగా విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి.భద్రు నాయక్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ ధరావత్ వెంకన్నను పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.




## పరిశీలన చేసుకుందాం- సంతులనంతో హెచ్‌ఐవిని అంతరం చేద్దాం

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



నేడు ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ హన్మకొండ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. కేఎంసీ, హన్మకొండ నందు ముఖ్య అతిథిగా సంధ్యారాణి, అడీషనల్ కలెక్టర్ ఎస్‌కే ఆరీఫ్, డిస్ట్రిక్ జూనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ తరుపున అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గిరికుమార్, డాక్టర్ బి.సాంబశివరావు, డీఎంహెచ్‌వో, ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో బ్యానర్లు, ప్లాకార్డుల ప్రదర్శనలతో నినాదాలతో కళాబృందాల సందేశాత్మక పాటలతో భద్రకాళి గుడి ఆడ్చి నుండి కొనసాగుతూ కేఎంసి ఆడిటోరియంకు చేరుకున్నారు. తదనంతరం కేఎంసి అవగాహన సదస్సులో భాగంగా డా.మదన్‌మోహన్‌రావు, అదరపు జిల్లా వైద్యాధికారి లెప్రసి, ఏయిడ్స్ స్వాగత ఉపన్యాసం చేస్తూ జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాల వార్షిక నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. తర్వాత ప్రతిజ్ఞ చేయించారు.

## ఆరోగ్య దర్శిని ఆవిష్కరించిన డీపీఆర్‌వో

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*



ఆరోగ్యదర్శని పక్ష పత్రిక 8వ వార్షికోత్సవ సంచికను గురువారం హనుమకొండలో డీపీఆర్వో లక్ష్మణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య దర్శిని పక్ష పత్రిక ఎడిటర్ డాక్టర్ పావుశెట్టి శ్రీధర్, డెస్క్ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ శంకేషి శంకరరావు, సీనియర్ జర్నలిస్టు పిన్న శివకుమార్, టియూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మదు, టీయుడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, వరంగల్ ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ

*ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 1 ప్రభాతవార్త :*




అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. ప్రపంచ ఏయిడ్స్ అవగాహన దినోత్సవం సందర్భంగా జాతీయ సేవాపథకం వాలంటీర్‌ల చేత ర్యాలీని విశ్వవిద్యాలయం రెండవ గేట్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ టి.శ్రీనివాసరావు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్యపి.మల్లారెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ, ఆచార్య బి.సురేష్‌లాల్, ఆచార్య వాసుదేవరెడినడ, టి.సవితా జ్యోత్స్న, ప్రోగ్రాం ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాదిని నివారిద్దాం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుదాం

*నల్లబెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

ఎయిడ్స్ మహమ్మారిని నివారిద్దాం ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుదాం అనే నినాదంతో మండలంలోని మేడపల్లి ప్రాథమిక వైద్యసిబ్బంది మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ ఏయిడ్స్ నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యాధికారి శషికుమార్ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మేడపల్లి, నల్లబెల్లి మండల కేంద్రంలో వైద్యసిబ్బంది ప్లాకార్డులతో ప్రజలకు ఎయిడ్స్ వ్యాది నివారణపై అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాది అనేది అంటు వ్యాది కాదని అంటించుకునే వ్యాది అని దీనిని గమణించి ఎయిడ్స్ వ్యాది గ్రస్తుల పట్ల చులకన భావం చేయకూడదని ఆయన సూచించారు. ఒక వేళ ఎయిడ్స్ వ్యాది గ్రస్తులుగా ఇబ్బంది కలిగినట్లయితే నేరుగా ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు నిర్వహిస్తే ఆ వ్యాది నిర్ధారణ అయినట్లు కనిపించినట్లయితే వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని దీనిపై వ్యాది గ్రస్తులు అధైర్యపడవద్దని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి, మేడపల్లి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నెక్కొండలో....



హైచ్ఐవి నివారణ ర్యాలీ మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది, ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో మానహారం ఏర్పాటు చేసి ఎయిడ్స్ డే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నగేష్, హెల్త్ సూపర్‌వైజర్ వరమ్మ, యూడిసిఎండి హాజర్ మమమ్మద్, ఏఎస్ఎం సుజాత, విజయ, కరుణ, సంజీవ, రవిచందర్‌రెడ్డి, రెండవ ఏఎన్ఎం సరిత, జరిత, నాగలక్ష్మి, సరోజన ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నియమావళిని తప్పనిసరిగా పాటించాలి

*నల్లబెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

భారత ఎన్నికల సంఘం సూచించిన అతి ముఖ్యమైన 9 నియమాలను బూత్ లెవల్ ఆఫీసర్లు తప్పనిసరిగా పాటించాలని నర్సంపేట ఆర్డీవో సి.శ్రీనివాసులు ఆదేశించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తహసీల్దార్ దూలం మంజుల కొత్త ఓటరు నమోదు కార్యక్రమం, చేర్పులు, మార్పులపై డీఎల్‌వోలకు అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల 3, 4వ తేదిలలో ఓటరు నమోదు, ఓటరు లీస్టులో చేర్పులు మార్పులు, సవరణకు సంబందించిన రిజిస్టర్‌ను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన నియమాలకు అనుగుణంగా ఓటరు నమోదు కార్యక్రమం ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆయన తెలిపారు. ఉదయం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు డీఎల్‌వోలు ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు డిప్యూటి తహసీల్దార్ కిరణ్‌కుమార్, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, ఏఎస్‌వో అనిల్‌కుమార్, మండలంలోని అన్ని గ్రామాల డీఎల్‌వోలు పాల్గొన్నారు.



## ఎఫ్ఎల్ఎన్‌పై టాస్క్ ఫోర్సు కమిటీలను రద్దు చేయాలి

*నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎన్(ఫౌండేషన్ లిటరసి అండ్ న్యూమరసి) పై ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్సు రద్దు చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి డిమాండ్ చేశారు.నర్సంపేట పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టిన ఎఫ్ఫెల్ఎన్ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చురుకుగా పాల్గొంటున్నారన్నారు.ఉపాధ్యాయులు కొరత కారణంగా రోజుకు 18 పిరియళ్లు బోధన చేయడం జరుగుతుందాన్నారు.టాస్క్‌ఫోర్స్ టీంను ఉర్పాటు చేయడంతో ఉపాధ్యాయులు ఉక్కిరి బిక్కిరి రావడం భయందోళన జరుగుతుందన్నారు.రద్దు చేయాలని,ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయాలని,రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 2న డిఈఓ కార్యాలయాల ఉదుట సాయంత్రం 4-30గంటలకు నిరసన చేయడం జరు గుత ుందన్నారు.ఉపాధ్యాయులు ఎక్కువ సంఖ్యలో కదిలి రావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.యాకయ్య, కార్యదర్శి కునమళ్ళ కొమ్మాలు, జిల్లా ఉపాధ్యక్షుడు దార్ల రవీందర్, మండల అధ్యక్షుడు ఎస్‌కె సర్దార్, ప్రధాస కార్యదర్శి పుజారి రవి, బాధ్యులు దాసరి కుమారస్వామి, శ్రీనివాస్, సంతోష్ కుమార్, బి.వెంకటేశ్వర్లు, వీరస్వామి, గిరగాని శ్రీనివాస్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షలు వెంటనే అందించాలి

*నల్లబెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన సొంత జాగలో ఇల్లు కట్టుకునే వ్యక్తులకు మూడు లక్షల రూపాయలు అందజేస్తామని ప్రకటిచిందని వెంటనే ఈ మూడు లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందించాలని సిఐటియు ఏఐకేఎస్, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ దూలం మంజులకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బయ్య కుమార్, సిపిఎం మండల కార్యదర్శి కడియాల మనోహర్‌లు మాట్లాడుతూ ఇల్లు కట్టుకునే పేద వారికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను ఇలాంటి శరతులు లేకుండా అందించాలని అదేవిధంగా అర్హత ఉన్న కుటుంబాలలో అందరికి పెన్షన్ ఇవ్వాలని దళితులందరికి దళితబందు వెంటనే ప్రభుత్వం అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సంవత్సరం జనవరిలో వడగండ్ల వానతో దెబ్బతిన్న పంటలతో నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల రూపాయలతో పేదవారు ఇండ్లు కట్టుకునేందుకు సహకరిస్తామని పేర్కొన్నారే తప్పా పేద ప్రజలకు అందజేయడం లేదని వెంటనే ఈ నగదును ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హత కలిగిన లబ్ధిదారులకు అందజేయాలని లేని పక్షంలో సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. అంతకు ముందు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆగయ్య, రమేష్, సుధాకర్, ఏశమ్మ, సాంబలక్ష్మి, రమ, రాజమ్మ, చేరాలు, మధు తదితరులు పాల్గొన్నారు.






## వాసవి సేవా పురస్కార్ అవార్డు గ్రహిత నాగభూషణ్

*నల్లబెల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త*



నల్లబెల్లి మండల వాసవిక్లబ్ అధ్యక్షుడు గంగిశెట్టి నాగభూషన్ వాసవి సేవా పురస్కార్, దాచపల్లి సేవా పురస్కార్‌కు ఎంపికైనట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ ఉమ్మడి జిల్లా గవర్నర్ దాచెపెల్లి సీతారాం పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2022వ సంవత్సరం వాసవి క్లబ్ సేవా పురస్కారాల కార్యక్రమం వరంగల్ పట్టణంలో జరుగగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన అనేక సేవా కార్యక్రమాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వ్యక్తులకు ఈ పురస్కారాలు అందజేయబడుతాయని ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగానే వాసవిక్లబ్ నల్లబెల్లి మండల అధ్యక్షుడు గంగిశెట్టి నాగభూషణ్‌కు ఈ పురస్కారం అందజేయడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా గవర్నర్ సీతారాం దంపతుల చేతుల మీదుగా సేవా పురస్కార్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజన్ చైర్మన్ దొడ్డ రమేష్, జోనల్ చైర్మన్ ఎర్రం రమేష్ తదితరులు పాల్గొనగా తనకు సేవా పురస్కార్ రావడానికి సహకరించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు గందె శ్రీనివాస్‌గుప్తా, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు పురం భద్రీనాద్‌గుప్తా, పట్టణ సంఘం అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్‌గుప్తాతో పాటు వాసవి క్లబ్ సభ్యులకు నాగభూషణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

*నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త*



తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నర్సంపేట అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వరంగల్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు పొన్నం మొగిలి జిల్లా మహిళా అధ్యక్షురాలు గోనెల పద్మ అన్ని మండలాల అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులు నాయకులు గూల్ల అశోక్‌కుమార్, ఈర్ల నర్సింహరాములు, పెండ్యాల సదానందం, బోల్ల స్వామి, తాడబోయిన స్వామినాథన్, నాయిని వేణు, డ్యాగల కిరణ్, మురళి, మొట్టం రవి, లింగన్న, దామ సాంబయ్య, పెండ్యాల మునేందర్, పల్లె రమేష్, ముదిరాజ్ కుల పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సోలర్ లైట్ల పంపిణి

*నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత బాలిక పాఠశాల నందు చదువుకుంటున్న విద్యార్థినీలకు సోలర్ స్టడీ లాంప్స్‌లను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్, కౌన్సిలర్లు, నర్సంపేట ఎంఇవో, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్‌లో పెద్దమ్మ ఆలయ నిర్మాణ కమిటీ

## అధ్యక్షులుగా నర్ర భద్రయ్య

## ప్రధానకార్యదర్శిగా అల్వాల ధనుంజయ

*వెంకటాపూర్, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా నర్ర భద్రయ్య, ఉపాధ్యక్షులుగా అన్నవేన సారంగం, ప్రధానకార్యదర్శిగా అల్వాయి ధనుంజయలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడబోయిన అశోక్, మాజీ సర్పంచ్ సాదయాదగిరి, మాజీ సింగిల్ విండో చైర్మన్ బొమ్మ డ రాజయ్య, అల్వాల కోటయ్య, రెడ్డి గణపతి, మంద వీరమల్లు, సొప్పరి సారయ్య, రెడ్డి పరశురాములు, ముదిరాజు గ్రామస్థులు పాల్గొన్నారు.



# కన్నాయిగూడెంలో ఏయిడ్స్ దినోత్సవం

*కన్నాయిగూడెం, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

కన్నాయిగూడెం ప్రభుత్వం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏయిడ్స్



నివారణ దినోత్సవం పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేశారు. ఇట్టి సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ఎం. సంతోష్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సైన్స్ ఉపాధ్యాయులు కె. వెంకన్న మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ఏ విధంగా వస్తుందో, ఎయిడ్స్ వ్యాధి రక్త మార్పిడి వలన, ఒకరు వాడిన సిరంజీలు వేరే వారికి ఉపయోగించిన సూదులు వలన, సురక్షితం కాని శృంగారం వలన ఈ వ్యాధి వస్తుందని అన్ని వ్యాధుల పట్ల విద్యార్తులందరు తెలుసుకొని వ్యాధులు రాకుండా నియంత్రణ చర్యలు తీసుకొని వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు పి. సత్యం, బి. శ్రీనివాస్, ఎన్. రామారావు, ఎస్. అనిల్ కుమార్, పి. వెంకటయ్య, బి. రామయ్యలు పాల్గొన్నారు.త

# ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలి

## ములుగు ఎమ్మెల్యే సీతక్క

*ములుగు, డిసెంబర్ 1, ప్రభాతవార్త :*

హైదరాబాద్‌లోని ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ క్రిస్టినాను ములుగు ఎమ్మెల్యే సీతక్క కలిసి ములుగు జిల్లాలోని ట్రైబల్ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ములుగు ఎమ్మెల్యే కోరారు. పాఠశాల విద్యా సంవత్సరం ముగిసేందుకు వచ్చినప్పటికీ ఇప్పటి వరకు కొన్ని పాఠశాలల్లో యూనిఫాంలు ఇవ్వలేదని, విద్యార్థులకు ప్రథమ చికిత్స చేయడానికి ఏఎన్ఎంలు లేక తీవ్ర ఇబ ్బందికి గురవుతున్నారని ఏఎన్ఎంలను నియమించాలని కోరారు. పాఠశాలల్లో అనారోగ్యానికి గురైన విద్యార్థులను ఆసుపత్రికి తరలించేందుకు వాహనం ఏర్పాటు చేయాలని, డార్మెటరీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందికి గురవుతున్నారని తెలిపారు. కొత్త భవనాలు నిర్మించాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వీటితో పాటు విద్యార్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని సీతక్క కోరారు.



# ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి

## -తాడ్వాయి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ సేవాసంఘం భారీ ర్యాలీ, దిష్టిబొమ్మ దగ్ధం

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఎయిడ్స్ మహమ్మారిని దరిచేరనివ్వద్దని, అదొక పెద్దభూతమని జాతీయ సేవాసంఘం ఆధ్వర్యంలో తాడ్వాయిలో ర్యాలీ నిర్వహించారు. తాడ్వాయి ఆరోగ్యకేంద్రం అధ్యక్షతన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని



తాడ్వాయి, ఇంధ్రనగరం, నర్సింగాపురం, ఎర్రగడ్డ, గ్రామాలలో ర్యాలీ నిర్వహించారు. ప్లకార్డులు చేతపట్టుకుని నినాదాలు చేశారు. మేడారం వెళ్ళే అర్చిగేటు వద్ద ఎయిడ్స్ మహమ్మారి దిష్టిబొమ్మను తగలబెట్టారు. ఈ సందర్భంగా ఐటీడీఏ డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో క్రాంతికుమార్ మాట్లాడుతూ .. ముఖ్యంగా యువతీ, యువకులు అవగాహనతో నడుచుకోవాలని అన్నారు. ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తినప్పుడు వైద్యులను సంప్రదించాలని అన్నారు. సరైన వైద్యం పొందితే ఎయిడ్స్ మహమ్మారి దరిచేరదని అన్నారు. అందుకోసం వైద్యుల వద్ద సూచనలు తీసుకోవాలని అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో సబ్‌సెంటర్ వైద్యులు, సిబ్బంది అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్‌లు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులతో గ్రామాలలోని వాడవాడల్లో ర్యాలీ నిర్వహించాలని అన్నారు. ప్రజలకు, యువతీ యువకులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సంఘం ప్రతినిధి సంధ్య, వైద్యులు నవ్య, మలేరియా డిఎంవో సంజీవరావు, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.డీ.ఖలీల్, డా.నాగరాజు, పీహెచ్‌ఈఎన్ సమ్మయ్య, కళాశాల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్‌లు, ఆశ్రమ పాఠశాల , కళాశాల విద్యార్థులు హెల్త్ అసిస్టెంట్, చిర తిరుపతి, మొగిలిపల్లి ముత్తయ్య,నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు వజ్రాయుధం లాంటిది

*స్టేషన్‌ఘన్‌పూర్,డిసెంబరు1 ప్రభాతవార్త :*

మండలంలోని చాగల్లు గ్రామంలో నాలుగు పోలింగ్‌స్టేషన్‌లను ఎలక్ట్రోల్ అబ్జర్వర్ డా.టికె.శ్రీదేవి ఐఏఎస్ గురువారం సందర్శించారు. ఈసందర్భంగా ఓటర్ల జాబితా సవరణ, కొతనత ఓటర్ల చేర్పులు, వివాహం



జరిగి గ్రామం నుంచి వెళ్లిపోయిన అలాగే చనిపోయిన వారి ఓటర్ల తొలగింపులు కార్యక్రమాలు త్వరితగతిన పూర్తిచేయాలని బూత్‌లెవల్ ఆఫీసర్‌లకు తగు సూచనలు జారీచేశారు. అదేవిధంగా గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మన ప్రజాస్వామ్య వ్యవస్థ మీద, ఓటుహక్కుకు ఉన్న ప్రాముఖ్యత, ఓటరు నమోదు, ఓటర్ల తొలగింపు తప్పు ఒప్పుల సవరణ ప్రక్రియ గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఓటుహక్కు వజ్రాయుధం లాంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఓటు విలువను తల్లిదండ్రులకు తెలియచేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఆర్ఐలు రవీందర్, అర్జున్, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి స్నేహితుల చేయూత

*జఫర్‌గడ్, డిసెంబరు1 ప్రభాతవార్త :*

జఫర్‌గడ్ గ్రామానికిచెందిన అరుకాల యాకయ్య ఇటీవల మృతిచెందగా ఈవిషయం తెలుసుకున్న 1990-91 ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన తోటి మిత్రులు, క్లాస్‌మెంట్స్ స్నేహితుడి కుటుంబానికి గురువారం రూ.40వేలు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఆర్థికసాయంతోపాటు మృతుడు కుమార్తె పేరుపై పోస్టాఫీసులో 40వేలు జమచేసి బాండ్ చెక్కును అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యాకయ్య కుటుంబానికి అందరం అండగా ఉంటామని వారికి భరోసాను ఇచ్చారు. కార్యక్రమంలో రాచమల్ల నరేందర్, సిహెచ్.అశోక్, పి.కృష్ణ, ఎడ్ల వెంకటస్వామి, జ్యోతి, రవి, సిరికొండ కుమార్, ఈగ గణేష్, బోనగిరి నాగరాజు, చెన్నయ్య, బి.రమేష్, తాళ్లపల్లి వెంకన్న, ప్రభాకర్‌రెడ్డి, రేవూరి రమేష్,ఎండి.మజహర్, సిహెచ్.కుమార్, ఎండి.కుద్దూస్, వలిపాషా, వి.శ్రీనివాసు, సాంబలక్ష్మీ, సోమలక్ష్మీ, మహేశ్వరి పాల్గొన్నారు.



# ములుగు వార్త

# టీడీపీ మండల అధ్యక్షునిగా బొక్క రామచంద్రం

*రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :*

టీడీపీ రఘునాథపల్లి మండల అధ్యక్షుడిగా మండలంలోని దాసన్న గూడెం గ్రామానికిచెందిన సీనియర్ నాయకుడు, నిడిగొండ సింగిల్‌విండో వైస్‌చైర్మన్ బొక్కరామచంద్రయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్య క్షులుగా ఈర్యానాయక్, అద్దూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కొంగరి నరసింహారావు, కోశాధికారిగా ఎండి.జాంగీర్, కార్యనిర్వహణ కార్య దర్శిగా బిర్రు యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన మండలపార్టీ అధ్య క్షుడు బొక్కా రామచంద్రయ్య మాట్లాడుతూ మండలంలో పార్టీ బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# గోవులను కబేళానికి తరలిస్తున్న వ్యక్తులపై కేసునమోదు

## -సీఐ అల్లె రాఘవేందర్

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు1ప్రభాతవార్త :*

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఎస్సీకాలనీలోని బీఫ్ సెంటర్ వద్ద గోవులను వధించి వాటి మాంసం అమ్మడానికి వాటిని తీసుకవెళ్లుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు సీఐ అల్లెరాఘవేందర్ ఆదేశాల మేరకు ఎస్ఐ శ్రావణ్‌కుమార్ పోలీసు సిబ్బందితో బుధవారం రాత్రి బీఫ్‌సెంటర్ వద్దకు వెళ్లి గోవులను స్వాధీనం చేసుకున్నారు. ఆవులను వధించడానికి తీసుకవచ్చిన ఘన్‌పూర్‌కు చెందిన ఎండి.జహంగీర్, చిన్నపెండ్యాలకు చెందిన ఎండి.హఫీజ్, ఎండి.జబ్బర్, ఎండి.అజీజ్ అలాగే శివునిపల్లి గ్రామానికి చెందిన ఎండి.ఖదీర్‌లపై కేసునమోదు చేయడం జరిగిందని సీఐ రాఘవేందర్ గురువారం తెలిపారు. వారి వద్దనుంచి 13 ఆవులను, ఐదు దూడులను స్వాధీనం చేసుకుని పాలకుర్తిలోని గోషాల తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.



# ఎయిడ్స్ నిర్మూలనపై యుద్ధం ప్రకటించాలి

## ఏయిడ్స్ బాధితులను అక్కున చేర్చి ఆ ప్యాయతతో ఆదరిద్దాం
## ఏయిడ్స్ దీర్ఘాకాలిక వ్యాధి నివారణ ఒక్కటే మార్గం
## ఎవివి డిగ్రీ కాళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్ధి కోమాకుల జయజ్ఞ

**వరంగల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త :** ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం సందరంగా ఎ.వి.వి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ డిగ్రీ కళాశాల విద్యార్ధి కోమాకుల జయజ్ఞ అధ్యక్షతన గురువారం కాకతీయ మెడికల్ కళాశాల నుండి ఎం.జి.ఎం ఐ.ఎం.ఎ హాల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వరంగల్ జిల్లా కలెక్టర్ డా.గోప,జిల్లా వైద్యాదికారి డా.వెంకట రమణలు ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి అక్రమ లైంగిక సంబంధాల ద్వారా, కలుషిత రక్తదానం కలుషిత సూదుల ద్వారా వచ్చే దీర్ఘకాళిక వ్యాధి అని అన్నారు. హెచ్ ఐవి తల్ల నుండి బిడ్డకు మాత్రమే వస్తుందని ఎయిడ్స్ గ్రస్థులను పట్టుకున్నా ముట్టుకున్నావారితో కలిసి సహ జీవనం కొనసాగాంచినా రాదని తెలిపారు. హెచ్ఐవి పాజిటివ్ అన్ని దీర్ఘవ్యాదుల వలె ఇది కూడా ఒకటని వారికి సహయ సహకారాలు అందించవలసిన అవసరమే ఎంతైనా ఉందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ప్రేమ పేరుతో అక్రమ మార్గలను ఎన్నుకోవద్దని సూచించారు. మ్యూరేజ్ బైఫోర్ సెక్స్ సరైన పద్ధతి సాంప్రదాయం కూడా కాదని వివాహం ఒక్కటే మార్గమని అన్నారు. ఎయిడ్స్ పై యుద్దం ప్రకటించాలని ఎయిడ్స్ వ్యాధి గ్రస్థుల ఆదరిస్తాం అనే నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎ.వి.వి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు ఆదిత్య కార్తికేయ అరుణ్ గణేష్ సిద్ధూ ఉమేష్ సమీర్ బాలాజి సంపత్ సూర్య వినయ్ తదితరులు పాల్గొన్నారు.





# కార్మికుల కడుపు కొడుతే ఏకమై ఎండగడుతాం

## ఆన్లైన్ తో అసలు కార్మికులకు ఏసరు
## లేడర్ నిధులు దొడ్డి దారి వద్దు
## చట్టప్రకారం హక్కులు, సంక్షేమాలు పొందుతాం
## రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న




**మామునూర్,ప్రభాతవార్త 01, డిసెంబర్ :** కార్మికుల కుడుపు కోడితే కార్మికులు అందరం ఏకమై ఏ ప్రభుత్వానైనా ఎండగడుతా మని బిఎన్ఆర్కెఎస్ వ్యవస్థానకుల, సంఘం యొక్క రాష్ట్ర అధ్యక్షులు కామల్ల అయిలన్న వరంగల్ కార్మికుల మహసభ లో అన్నారు. భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ చిలువేరు రాజేందర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరంగల్ జిల్లా ఎడవ మహసభకు ముఖ్య అతిధిగా కామల్ల అయిలన్న హజరై మాట్లాడుతూ ప్రభుత్వాలు అన్లైన్ విధానం తీసుకు రావడం వల్ల అసలైన కార్మికుల కు ఏసరై దొంగలకు దోచుకునే అవకాశం ప్రభుత్వలే కల్పించాయని అన్నారు, ఇతర వృత్తుల కలవారికి పెన్షన్ ఏవిధంగా ఇస్తున్నారో నిర్మాణ కూలీలకు కూడ పెన్షన్ ఇవ్వాలి. మరణ ఇన్సూరెన్స్ పెంచాలి అలాగే లేబర్ సోమ్మును ఇతర పధకాల కు దొడ్డి దారిన దోచి పెట్టకుండ కార్మికులకే ఆ సోమ్ము చెందేలా చెయ్యాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవభరిస్తూ 1996 చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర లో బాగంగా కార్పొరెటర్కు అనుకులంగా 4 లేబర్ కొడ్ లను తేచ్చిందన్నారు. ఇలాంటి అన్యాయాలు కార్మికులకు జరుగకుండ కార్మికులంత ఏకమైపొరాటం చేసి చట్ట ప్రకారం హక్కులు సంక్షేమ పధకాలు సాదించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బిఎన్ఆర్కెఎస్ వరంగల్ జిల్లాఅధ్యక్షేలుగా చిలువేరు రాజేందర్ ను ఉపాధ్యక్షులుగా మల్లం రమేష్ పటేల్ ఎంబడి నరసింహ స్వామి ప్రదాన కార్యదర్శిగా సంగినేని కృష్ణ కార్యదర్శిగా అడెపు శ్రీను కోశాధికారి గా తూళ్ల బాబు ప్రచార కార్మదర్శులుగా ఎండి జావేద్ మరుపట్ల శ్రీను లను కమిటికి సంబంధించిన సభ్యులను ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు తాటికొండ మధుపంకెర్ల కుమార స్వామి ప్రచార కార్యదర్శులురాసమల్ల కొమురయ్య వేములకోండ సంపత్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నరసింహులు జిల్లా ప్రచార కార్యదర్శి జేరిపోతుల బిక్షపతి జిల్లా మండలం గ్రామ కార్మిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# “చెరువులను” మింగేస్తున్నారు

**నెల్లికుదురు,డిసెంబర్ 1,ప్రభాతవార్త**

చెరువులు లేదా జలాశయాలు నీరు నిల్వ చేయు ప్రదేశం. చెరువులు దాదాపు వర్షపు నీరుపై ఆదారపడుతాయి.పూర్వం ఈ చెరువు నీటిని మంచినీటి వనరుగా వాడుకునే వారు కావడంతో అనాటి మహారాజులు ప్రజల అవసరాల కోసం,పాడిపంటలు పండించుకోవడం కోసం చెరువులు తవ్వించేవారు.ముఖ్యంగా చెరువులు నిర్మించినవారిలో కాకతీయులు ముఖ్యులు. అందుకే తెలంగాణ ప్రభుత్వం వచ్చాక కాకతీయుల నాటి చెరువులన్నీ ప్రస్తుతం రానురాను పూడికతో పూడిపోయాయని భావించి చెరువుల మరమత్తుకోసం మిషన్కాకతీయ ప్రత్యేక కార్యక్రమం చేపట్టి మరమత్తులు చేసి, చెరువులను లోతు తీయడంతో నీటి సామార్ధ్యం పెరిగి నేడు భూగర్భజలాలు పెరిగి పాడిపంటలతో తెలంగాణ సశ్యశ్యామలం అవుతుంది. ప్రభుత్వం చెరువుల రక్షణకోసం ప్రత్యేక కార్యక్రమాలు, కార్యచరణ చేపడుతున్నప్పటికి కొందరు మాత్రము ప్రజలందరి ఆస్థిగా బావించే చెరువులను తమసొంతం చేసుకోవడం కోసం,భూ ప్రక్షాళనకన్న ముందు కాసుల కక్కుర్తితో గుట్టుచప్పుడు కాకుండా అప్పటి గ్రామరెవిన్యు అధికారులు ఏ భూమి ఎవ్వరిపేరుమీద ఎక్కిస్తున్నామో ఎవ్వరికి ఎరుక, ఎవ్వరు చూస్తున్నారు.. అనే రీతిలో ఇది చెరువు శిఖం భూమా..! అది ప్రభుత్వ భూమా అనేది ఏమి చూడకుండా భూములను ఎక్కించారని ప్రజలు ఆరోపిస్తున్నారు.అప్పుడు ఎక్కించిన భూములను ఓ పథకం ప్రకారం భూ ప్రక్షాళనలో పట్టాలుగా అదే అధికారులు అవే భూములను ఎక్కించి ఉండవచ్చునని ఒక్కోక్కటి వెలుగులోకి వస్తున్న క్రమంలో ప్రజలు చర్చించుకుంటూ ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.

చెరువుల విస్ధీర్ణం విషయానికి వస్తే మండలంలో 1) నెల్లికుదురు మండల కేంద్రంలో పెద్దచెర్వు 34సర్వే నెంబర్లో 393.33 ఎకరాలు,పులి కుంట 652 సర్వే నెంబర్లో 78 ఎకరాలు,కుంట చెర్వు 202 సర్వే నెంబర్లో 33.24 ఎకరాలు,మల్లేసముద్రం చెర్వు 2) బ్రాహ్మణకొత్తపెల్లి పెద్దచెర్వు 404 సర్వే నెంబర్లో 207.33 ఎకరాలు 3)మదనతూర్తి చెర్వు 195 సర్వే నెంబర్లో 67.32 ఎకరాలు 4)మునిగలవీడులో చౌటకుంట చెర్వు 85 సర్వే నెంబర్లో 12.26 ఎకరాలు,నందావరం చెర్వు 108 సర్వే నెంబర్లో 107.13ఎకరాలు, నడిమి చెర్వు 754 సర్వే నెంబర్లో 149.22 ఎకరాలు, మామిడికుంట చెర్వు 807సర్వే,నెంబర్లో 27.14 ఎకరాలు, గునుగుకుండ చెర్వు 865 సర్వే నెంబర్లో 33.15 ఎకరాలు 5) నైనాల గుండం చెర్వు 562 సర్వే నెంబర్లో 84.16ఎకరాలు,శిఖం చెర్వు 201 సర్వే నెంబర్లో 10.32 ఎకరాలు 6) రావిరాల పెద్దచెర్వు 361సర్వే నెంబర్లో 150.01 ఎకరాలు (7) శ్రీరామగిరి వెంకన్నకుంట 20 సర్వే నెంబర్లో 7.17ఎకరాలు,పెద్దచెర్వు 40 సర్వే నెంబర్లో 145.38 ఎకరాలు,రామలింగంకుంట 61సర్వే నెంబర్లో 24.20 ఎకరాలు,ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 188లో 15.23ఎకరాలు,పుష్కలకుంట చెర్వు 504 సర్వే నెంబర్లో 7.17,505లో 10.09 ఎకరాలు (8) చిన్ననాగారం మర్రికుంట చెర్వు 142 సర్వే నెంబర్లో 19.06 ఎకరాలు,కర్కటచెర్వు 166 సర్వే నెంబర్లో 2.19 ఎకరాలు,ఊరచెర్వు 170 సర్వే నెంబర్లో 40.14ఎకరాలు 9) పంగలకుంట చెర్వు 169 సర్వే నెంబర్లో 32.27 ఎకరాలు,శనిగకుంట 127 సర్వే నెంబర్లో 148.00 ఎకరాలు,మద్దెలకుంట చెర్వు 34సర్వే నెంబర్లో 67.31 ఎకరాలు,పెద్ద చెర్వు 27సర్వే నెంబర్లో 289.10 ఎకరాలు (10) చిన్నముప్పారం సోమకుంట చెర్వు 679 సర్వే నెంబర్లో 22.14 ఎకరాలు,సంపెల్లికుంట చెర్వు 459 సర్వే నెంబర్లో 33.11 ఎకరాలు,పెద్దచెర్వు శిఖం 142లో 217.30 (11)ఆలేరులో ఎదెళ్ళకుంటచెర్వు 422 సర్వే నెంబర్లో 64.35,363సర్వే నెంబర్లో 39.02 ఎకరాలు,బ్రాహ్మణపెల్లి కుంట చెర్వు 412 సర్వే నెంబర్లో 24.27 ఎకరాలు,అప్పిరెడ్డికుంట చెర్వు 408 సర్వే నెంబర్లో 24.13 ఎకరాలు,శిఖం చెర్వు 122 సర్వే నెంబర్లో 203.33ఎకరాలు (12) వావిలాల పెద్దచెర్వు 09సర్వే నెంబర్లో 85.21 ఎకరాలు,ముత్యాలమ్మకుంట చెర్వు 266 సర్వే నెంబర్లో 11.34 ఎకరాలు (13) నర్సింహులగూడెం ఊర్గులకుంట 17 సర్వే నెంబర్లో

**ఖబ్జాలకు అడ్డలుగా చెరువులు**
**చెరువు శిఖాల్లో పట్టాభూములా...?**
**చెరువులకు ఎఫ్టిఎల్ హద్దులు నిర్ణయించేదెప్పుడు**
**శిఖాం,ప్రభుత్వ భూములు పట్టాలుగా ఏలా మారుతాయి..?**
**భూములు లేకున్నా,రైతు బంధుకోసం చెరువులకు పట్టాలు**
**నిర్వీర్యం అవుతున్న ప్రభుత్వ రైతు బంధు లక్ష్యం**
**అధికారుల అశీస్సులతో రాల్లు,బొల్లకు రైతు బంధు**
**రెవిన్యూ అధికారుల మాయాజాలం**

24.15 ఎకరాలు,వెంకన్నకుంట 60 సర్వే నెంబర్లో 48.29 ఎకరాలు,శిఖం సర్వే నెంబర్ 117లో 8.28 ఎకరాలు,227సర్వే నెంబర్లో 16.27 ఎకరాలు,344 సర్వే నెంబర్లో 11.11 ఎకరాలు,పెద్దనాగుల కుంట 258 సర్వే నెంబర్లో 56.17ఎకరాలు (14) కాచికల్ యతిరాజులకుంట 332సర్వే నెంబర్లో 33.28 ఎకరాలు (15) రామాంజపురం బట్టులవాణికుంట 144సర్వే నెంబర్లో 29.31 ఎకరాలు (16) ఎర్రబెల్లిగూడెం రెడ్డప్పకుంట 227 సర్వే నెంబర్లో 32.02 ఎకరాలు గిన్నెలకుంట 179 సర్వే నెంబర్లో 49 ఎకరాలు,ఊరుచెర్వు 158సర్వే నెంబర్లో 46.33 ఎకరాలు (17) మేచరాజుపెల్లి తూర్పుచెర్వు 128 నెంబర్లో 178.16 ఎకరాలు,సింగలదేవి కుంట 89 సర్వే నెంబర్లో 27.28 ఎకరాలు.కుమ్మరికుంట 21 సర్వే నెంబర్లో 13.39 ఎకరాలు ఇవి మండలంలో ఉన్న చెరువులు,అచెరువులు ఉండాల్సిన విస్తీర్ణం ఎకరాల్లో.

మండలంలోని చెరువులు ఉండి వర్షాకాలం నీటితో నిండి పాడిపంటలకు అనుకూలంగా పాడిపంటలు పండిస్తూ,వ్యవసాయ రంగానికి పెద్దదిక్కు ఉంటున్న ఈ చెరువులకు తెలంగాణ ప్రభుత్వం వచ్చాక చెరువులకు ఎఫ్టిఎల్ హద్దులు నిర్ణయిస్తామని నిర్ణయం తీసుకున్నప్పటికి క్రమంలో ఆచరనలో అమలు కాకపోవడంతో చెరువులు కబ్జాలకు గురైతున్నాయని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.చెరువులు పక్కకు,చెరువుల కింది ఉన్న అనేక మంది చెరువు సర్వేనెంబర్తో కాకుండా వారివారి పట్టాభూముల సర్వేనెంబర్లపై పట్టాలెక్కించుకుని,నేడు అ చెరువు భూములను ఖబ్జాచేయడం కాకుండా ఏకంగా రైతు బందును కూడ తీసుకుంటూ ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని,పట్టాభూములా,చెరువు శిఖం భూములా,ప్రభుత్వ భూములా అని తెలియకుండా రెవిన్యు అధికారులు ఏలా చెరువు అని తెలుస్తున్నప్పటికి పట్టాలు ఏలా ఇస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు ? ఇప్పటికైన చెరువు,శిఖాం,ప్రభుత్వ భూములను గుర్తించి చెరువులకు సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని,పట్టాలు చేసిన అధికారులపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు సూచిస్తున్నారు.

ఉదహారణకు మండలంలోని చిన్ననాగారం గ్రామ ఊరు చెర్వు ఊరచెర్వు 170 సర్వే నెంబర్లో 40.14ఎకరాలు ఉండాలి,కానీ ఊరు చెరువుకు పక్కనే ఉన్న 107సర్వే నెంబర్లో చెరువు శిఖాం భూమిని పట్టాచేసుకుని,నేడు అదిచెరువు భూమికాదు పట్టాభూమి అని చూపించే పరిస్థితి దాపురించిందని,క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలిస్తే అది చెరువు శిఖాం భూమా..! కాద అనే విషయం తెలుస్తుందని,ఇది రెవిన్యు అధికారులు మాముల్ల మత్తులో చెరువు భూమిని పట్టాగా చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు.అధికారులు స్పందించి చెరువు సర్వే నిర్వహించి,హద్దులతోపాటు ఇందుకు కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని,ఇలాగే మండలంలో అనేక చెరువులు ఖబ్జాకు గురౌతున్నాయని,మరి కొంతమంది రైతు బందుకోసం భూమి ఉన్నా లేకున్నా చెరువు భూములను పట్టాచేసుకుని రైతు బందు అనుభవిస్తున్నారని క్షేత్రస్థాయిలో అధికారులు చెరువుల భూములను పరిశీలించి,ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాద్యత అధికారులపై ఉందని,అందుకు అధికారులు రక్షణ చర్యలు చేపెట్టే దిశలో ప్రయత్నాలు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### చెరువులకు ఎఫ్టిఎల్ నిర్ణయించి రక్షణ చర్యలు చేపట్టాలి
### సిపిఎం మండల నాయకులు ఇసంపెల్లి సైదులు



ప్రభుత్వ చెరువులను కాపాడె దిశలో ప్రయత్నాలు చేయాలి,ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే కాసులకు కక్కుర్తిపడి చెరువు భూములుకు పట్టాలేలా ఇస్తారు.ఇవన్నీ తేలాలంటే చెరువుల కొలతు చేపట్టి బౌండరీ హాద్దులు నిర్ణయించాలి.పేదవానికి గుంటభూమి ప్రభుత్వం ఇవ్వదు కానీ ఎకరాలు ఆక్రమించుకుంటుంటే అధికారులు చర్యల తీసుకోరా?రాల్లు,బొల్లకు రైతు బంధు తీసుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలి.

### చెరువు శిఖం,ప్రభుత్వ భూములకు రక్షణ చర్యలు చేపట్టాలి :
### సిపిఐ మండల కార్యదర్శి వరిపెల్లి వెంకన్న



గతంలో ఉన్న చెరువులు ప్రస్తుతం ఉన్న చెరువులు విస్దిర్ణంలో తగ్గిపోతున్నాయి. అక్రమించుకునే ఆక్రమించు కుంటుంటే అధికారులు వత్తాసు పలుకుతున్నారు. అధికారులు కరక్టుగా ఉంటే అక్రమనలు నిరోదించోచ్చు, ఇప్పటికైన అధికారులు స్పందించి మండల వ్యాప్తంగా ఉన్న చెరువులను సర్వేనిర్వహించి, హద్దులు నిర్ణయించాలి. అక్రమించకుని అక్రమంగా పట్టాలు చేసుకున్న వారిని గుర్తించి, పట్టాలు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

### ప్రభుత్వ భూములు,చెరువు శిఖాం భూములు ఆక్రమించకున్న వారిపై చర్య తీసుకోవాలి : ప్రజాపంథ డివిసన్ కార్యదర్శి కొత్తపెల్లి రవి

పేదలకు గుంటభూమి ఇవ్వాలంటే ఇవ్వని ప్రభుత్వం ప్రభుత్వ భూములు,చెరువు శిఖాం భూములు ఆక్రమించకున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోదు,అధికారులు అండదండలతొనే ప్రభుత్వ భూములు ఖబ్జాల పాలవౌతున్నాయి.ప్రభుత్వ భూములు,చెరువు శిఖాం భూములకు పట్టాలేట్ల ఇస్తారు.అధికారులు ప్రభుత్వ భూములను కాపాడాలి.

# 'మల్లన్నను' దర్శించుకున్న ఎమ్మెల్యే..

**పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలున 'ఆరూరికి' ప్రజాప్రతినిధులు,నాయకుల శుభాకాంక్షలు**



ఐనవోలు,ప్రభాతవార్త

ఐలోని మల్లికార్జునస్వామి వారిని వర్ధన్నపేట శాసన సభ్యులు ఆరూరి రమేష్ 27వ వివాహ వారి ్షికోత్సవం సందర్బంగా గురువారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ముందుగా ఎమ్మెల్యే వస్తున్న సమాచారం అందుకున్న ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వం ్రావు,పూజారులు,ఆలయ సంప్ర దాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలి కారు.సా ్వమివారిని దర్శించుకున్నాక శేషవస్త్రాలు బహుకరించి తీర్థప్రసాదాలు అంద ేజేసి ఆశీర్వదించారు.అనంతరం డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మార్నేని మధుమతి ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందజేసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు ఎమ్మెల్యేకు పుష ్పగుచ్చాలు అందజేసి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఆవరణం లో మొక్కను నాటి నీరు పోశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,జిల్లా కో-ఆప ్షన్‌మెంబర్ ఉస్మాన ్అలీ,వైస్ ఎంపీ పీ తంపుల మోహన్,నందనం సొసైటీవైస్ చైర్మన్ తక్కలపల్లి చందర్ రావు, మండల పార్టీ అధ్యక్షకార్యదర్శులు పోల పల్లి శంకర్‌రెడ్డి,బుర్ర రాజశేఖర్ గౌడ్,మండల రైతు బంధు సమితి కో-ఆర్డినేటర్ మజ్జిగ జైపాల్, మండల కో-ఆప్షన్‌మెంబర్ గుంషా వలీ,నియోజకవర్గ అధికార ప్రతినిధి మిద్దెపాక రవీందర్,ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సమ్మయ్య,సర్పంచ్‌లు జన్ను కుమారస్వామి,కత్తి దేవేందర్,బోయినపల్లి శ్రీనివాస్‌రావు,కంజర్ల రమేష్,బరిగెల ఆరోగ్యం,గోకే రేణుక శ్రీని వాస్, రాజమణి బెన్‌సన్,పోలేపాక స్వర్ణ రవి,ఎంపీటీసీలు కల్పన మధుకర్,కడ్డూరి రాజు,తాట ికాయల రమేష్,మెరుగు రాజే ందర్,ఉప సర్పంచ్ సతీష్,నాయకులు కొమురయ్య, సురేష్, శ్రీనివాస్, నరేష్ ,అరుణ్,కొమలత, పరమేష్, కంకర శ్రీ నివాస్,పెండ్లి తిరుపతి,పాల్గొన్నారు.




# డి.ఎ లను వెంటనే మంజూరు చేయాలి

## -టీ.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్

నడికూడ,ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం పెండిగ్‌లో ఉన్న డి.ఎ లను మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని టీ.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రావుల రమేష్ మరియు మండల అద్యక్షుడు ఎన్.అన్నారెడ్డి డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ నిత్యవసర ధరలకు పెపునకు అనుగుణంగా ప్రభుత్వం ఉద్యోగ ఉపాద్యాయులకు ప్రతి 6 నెలలకు ఒకసారి డి.ఎ ను ఇవ్వాలని అన్నారు.కాని దానికి విరుద్దంగా ఇప్పటి వరకు 9.10 శాతాన్ని ప్రభుత్వం పెండింగ్ లో ఉంచడం దారుణమన్నారు.కేంద్ర ప్రభుత్వం 6 నెలలకు ఒక సారి డి.ఎ ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం మనిది ధనిక రాష్ట్రమని ధాంబికాలు పలుకుతూ ఉద్యోగుల డి.ఎ లు ఇవ్వకుండా ఉసురుపోసుకోవడం క్షేమకరం కాదన్నారు.ఇవే కాకుండా పిల్లల ట్యూషన్ ఫీజులు,పండగ అడ్వాన్స్ తదితర వాటిని మర్చిపోయేటట్లు ఈ ప్రభుత్వం చేసిందన్నారు.తెలంగాణ వస్తే అన్ని వర్గాల ప్రజల బతుకులు మారతాయని ఉద్యమాల ద్వారా తెలంగాణ సాదించి పరిపాలనా అప్పజెప్పితే పాలకులు మాత్రం లక్షల కోట్ల అప్పు చేసి న్యాయంగా రావాల్సిన వాటికి ఎగనామం పెట్టి అద్భుతమైన పరిపాలనా అని చెప్పుకోవడం వీరికే చెల్లిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న మూడు డి.ఎ లను వెంటనే మంజూరు చేసి ఉత్తర్వులు జారీ చేయాలని టిపిటీఎఫ్ డిమాండ్ చేస్తుందని తెలిపారు.

# కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన తూర్పు ఎమ్మెల్యే



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

గ్రేటర్ వరంగల్ మహానగరం 12వ డివిజన్‌లోని లక్ష్మీ మెగా టౌన్‌షిప్ యజమానులు నూతనంగా ఎన్నుకోబడిన ప్యానెల్‌కు ప్రెసిడెంట్‌గా నేలకుర్తి కరుణాకర్ రెడ్డి, జరనల్ సెక్రటరీ కొడకండ్ల రామచంద్ర మూర్తి కోశాధికారి బంక సుదర్శన్, గౌరవ అధ్యక్షులు గజ్జి రవి, వర్కింగ్ ప్రెసిండెంట్ లడే సురేష్, వైస్ ప్రెసిడెంట్ దుగ్యాల శ్రీనివాసరావు, నారపాక డేవిడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆడెపు సురేష్, పింగిలి సదానందం, గౌరవ సలహాదారులు డాక్టర్ గజ్జెల సుధాకర్, శరత్ సంయుక్త కార్యదకర్శి గొలుసుల సదానందం, దుర్గనాల బాబురావు, జాయింట్ ట్రెజరర్స్ కొనిశెట్టి రాము, తొగిడి ప్రభాకర్, ప్యానెల్‌కు కార్యవర్గ సభ్యులుగా ట్రెజరర్స్ కొనిశెట్టి రాము, తొడిగి ప్రభాకర్, ప్యానెల్‌కు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సందర్భంగా స్థానిక కార్పోరేటర్ కావటి కవిత రాజుయాదవ్ ఆధ్వర్యంలో గురువారం వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కమిటీ వారు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు అందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# దాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలి

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన

## జాయింట్ కలెక్టర్ సంద్యారాణి



నడికూడ,ప్రభాతవార్త:

రైతు లకు ఇబ్బందులు కలగకుండా వరిదాన ్యం కొన ుగోళ్ళు వేగవంతం చేయా లని హన్మకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ సంద్యా రాణి తెలిపారు. నడికూడ మండలం కేంద్రంలో ఐకెపి మరియు పిఎసీఎస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె గురువారం సందర్శించి పరిశీలించారు.తేమ శాతాని ్న చెక్ చేసి తేమ 17 శాతం మించకుండా చూడాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ళు జరగకపోవడాన్ని గమనించి రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ళు వేగవంతం చేయాలని తెలిపారు.టార్పాలిన్స్ కూడా అందుబాటులో ఉంచుకోవాల న్నారు.తరుగు లేకుండా చర్యలు తీసుకోవాలని కేంద్రాలకు మిల్లర్లను యాడ్ చేయాలని సంబందిత అధికారులకు ఆదేశించారు.జేసి వెంట నడికూడ ఎమ్మార్వో మహేందర్,మాదారం సొసైటి సీఈఓ షర్ఫొద్దిన్,ఏపిఎమ్ రమాదేవి,స్థానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు తదితరులు ఉన్నారు.

# పట్టాలు ఇచ్చేదాక ఉద్యమం ఆగదు

## -ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్



ఎల్కతుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో ఉన్న చెరువు సర్వే నెం. 774 శిఖం భూమి గత 15 రోజుల నుంచి ఇండ్ల ప్లాట్ల కోసం ప్రజలు గుడ ిసెలు వేసుకున్న క్రమంలో వారి కోసం ప్రత్యేకంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి మారపాక అనిల్ కుమార్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నివాసం లేని వారికి నివాసం కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు భూ పోరాట నాయకులు, కర్రె లక్ష్మణ్ నిమ్మల మనోహర్ పట్నం స్వామి ఏఎస్ఎఫ్ నాయకులు సంతోష్ తిరుమల విజయ్,కర్రె మొండయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివాస్ ర్యాలీని ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు

## -విద్వేషాలు రెచ్చగొట్టే పార్టీలను తరిమి కొడతాం

## -ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ప్రభుత్వ చీఫ్ విప్, నగర మేయర్



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

2009 నవంబర్ 29 న కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని ఉద్యమ సమయంలో కేసీఆర్ చేసిన ఆమరణ నిరాహార దీక్షను యావత్ తెలంగాణ ప్రజలు గుర్తు చేసుకునే విధంగా గురువారం గ్రేటర్ వరంగల్ బల్దియా కార్యాలయ ఆవరణలో ప్రజాప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ చేతుల మీదుగా దీక్షా దివాస్ బైక్ ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాటా ్లడుతూ తెలంగాణ కోసం జర్నలిస్టు మిత్రులకు తెలంగాణ పక్షాణ నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సుభిక్షంగా శాంతియుతంగా ఉన్న రాష్ట్రంలో వైఎస్ షర్మిల పాదయాత్ర పేరిట ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టి తెలంగాణలో గొడవలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని వైఎస్ షర్మిళ ఉద్యమకారులు శాసనసభ్యులు అయిన పెద్ది సుదర్శన్ రెడ్డిపై అసభ్య కర పదజాలంతో దుర్భాషలాడడం దురదృష్టకరమని రాజకయంగా ఎన్ని విమర్శలు చేయవచ్చు కానీ ఒక మహిళ అయి ఉండి ఎదుటివారి మనోభవాలు దెబ్బతినేలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని హితవు పలికారు. ఉద్యమ సమయంలో కను చూపు మేర కనిపించని బీజేపి నాయకులు, ప్రస్తుతం ప్రజల మధ్య విద్వేశాలు రెచ్చగొట్టి అధికారం కోసం పాదయాత్రల పేరుతో తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, ఉద్యమనేత బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ దీక్షా దివాస్ పురస్కరించుకొని గురువారం వరంగల్ నగరంలో దీక్షా దివాస్ 11 రోజులు నగరంలో ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఆద్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి , ప్రజాప్రతినిధులు, చైర్మన్లు నాగుర్ల వెంకటేశ్వర్లు, అజీజ్ ఖాన్, ఉద్యమకారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు మనోధైర్యంతో ఉండాలి



**కష్టపడి సాధించలేనిది ఏది లేదు ఎస్సై**

ఎల్కతుర్తి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఎస్సై, కానిస్టేబుల్ దేహదారుడ్య పరీక్షకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు కావాల్సిన షార్ట్ పుట్‌ను ఎల్కతర్తి ఎస్సై జక్కుల పరమేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడితే విజయం వరిస్తుందని ప్రపంచంలో కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఈసందర్భంగా అన్నారు. అలాగే శారీరక పరీక్షకు సంబంధించిన పలు సూచలను తెలియజేసి, యువతీ యువకులు కష్టపడి ఉద్యోగాలు సాధించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పరమేష్, కానిస్టేబుల్స్ వెంకన్న నాయక్, సోమేశ్వర్ నాయక్, నిరుద్యోగ ట్రైనర్‌లు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇళ్లస్థలాలు పంపిణీ చేయాలి

## -సీపీఐ నాయకులు

## -ప్రభుత్వ స్థలంలో జెండాలు పాతిన సీపీఐ నాయకులు



భీమదేవరపల్లి, డిసెంబర్ 1, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ నాయకులు కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ రాష్ట్ర సభ్యులు మండల సీపీఐ ప్రధాన కార్యదర్శి ఆదర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు ముల్కనూర్ మార్కెట్ పక్కన ఉన్న రెండెకరాల 24 గుంటల భూమిని బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు పంచాలని డిమాండ్ చేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంచాల రమాదేవి, మంచా తిరుపతి ఆదరణ రమేష్ టేకుమట్ల అశోక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## నర్సరీ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీడీవో

**రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారంలో భాగంగా మండలంలోని కన్నాయపల్లి గ్రామంలో నూత



నంగా ఏర్పాటు చేయనున్న నర్సరీని గురువారం ఎంపీడీవో ఎండి.హాషీం పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో మొక్కలు నాటేందుకు నూతనంగా నర్సరీని, నర్సరీ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. ఈజీఎస్ కూలీలతో 25వేల నర్సరీ మొక్కలు బ్యాగుల ద్వారా మొక్కలను పెంచనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఈసీ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ మల్లేశ్, రవి, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సంస్థాగత నిర్మాణంలో ఆలీంపూర్ గ్రామ కమిటీ

**బచ్చన్నపేట, డిసెంబరు1 ప్రభాతవార్త :**

ఎమ్మార్పీఎస్ ఆలీంపూర్ గ్రామ కమిటీలో అధ్యక్షులుగా చెల్లపురం




శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా పాకాల కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా పాకాల శ్రీకాంత్, కార్యదర్శిలుగా పాకాల బాబు, మనేపల్లి నరేష్, ప్రచార కార్యదర్శిగా పాకాల అజిత్, సభ్యులు పాకాల వంశీ, కొమ్ము ఉదయ్, పాకాల కర్ణేష్‌లను ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ తెలిపారు.

## ఏయిడ్స్ అంటువ్యాధు కాదు..

**స్టేషన్‌ఘన్‌పూర్ డిసెంబరు1 ప్రభాతవార్త :**

ప్రపంచ ఏయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని శివునిపల్లి గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కమలాకర్ ఆధ్వర్యంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి స్థానిక వివేకానంద విగ్రహం మీదుగా ఘన్‌పూర్‌లో ఏయిడ్స్‌పై వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం జరిగినీ రానయలీలో విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ఎయిడ్స్ అంటువ్యాధి కాదని అంటించుకునే వ్యాధి అని, క్షణికావేశంలో ఎటువంటి తప్పులు చేయరాదని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. రానయలీలో కళాశాల అధ్యాపకులు వి.లలిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సిహెచ్.లావణ్య, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే డివిజన్‌లో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఉన్నతశ్రేణి ఆస్పత్రి వద్ద నుంచి ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఏయిడ్స్‌పై అవగాహన కల్పించారు.

## రఘునాథపల్లి తహసీల్దార్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**రఘునాథపల్లి, డిసెంబరు1 ప్రభాతవార్త :**

రఘునాథపల్లి తహసీల్దార్ ఎండి.అన్వర్‌పై మండలంలోని మేకలగట్టు ఎంపీటీసీ బానోతు భిక్షపతినాయక్ జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్యకు గురువారం ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీ భిక్షపతినాయక్ మాట్లాడుతూ రఘునాథపల్లి మండలం మేకలగట్టు పరిధిలోని తమ తండ్రి బానోతు హరిచంద్ర పేరున గత 50నుంచి60సంవత్సరాలుగా రికార్డులో వస్తు, తమ పేరున పట్టా కలిగి ఉన్న భూమిని, మేము మా కుటుంబ అవసరాల నిమిత్తం మా కుటుంబ సభ్యులతో పరిచయం ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి మా వద్దకు వచ్చితాను అమెరికాకు వెళ్లుతున్నానని, ష్యూరిటీ రికార్డులకోసం కొంత భూమి కావాలని చెప్పగా మా భూమిని కిరణ్‌కుమార్‌రెడ్డిపై నమ్మకంతో తన పేరున ష్యూరిటీ కోసం రికార్డు మార్పిడి చేయించామన్నారు. ఆరునెలల తరువాత అమెరికా నుంచి వచ్చాక తిరిగి మా పేరున తిరిగి రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మించి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని, ఐతే మేము రిజిస్ట్రేషన్‌చేసిన మరుసటి రోజే కిరణ్‌కుమార్‌రెడ్డి అనే వ్యక్తి మల్లికార్జున్‌రావు అనే వ్యక్తికి సదరు భూమిని విక్రయించాడన్నారు. ఇటీవల కాలంలో తహసీల్దార్ ఎండి.అన్వర్ మా గ్రామానికిచెందిన కొందరితో జతకట్టి తనపై, తన కుటుంబ సభ్యులపై అక్రమంగా పట్టా కలిగి ఉన్నానని, మా భూమికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తితో పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు ఫిర్యాదు చేయాలని పురమాయించి కేసు ఎఫ్ఐఆర్ 289/2022 ద్వారా నమోదు చేయించాడన్నారు. అంతేగాకుండా గ్రామానికి చెందిన కొందరితో కలిసి డబ్బులకు లాలూచీపడి రఘునాథపల్లి తహసీల్దార్ మమ్ములను మా కుటుంబ సభ్యులను పిలిపించి కేసులు పెడతామని బెదిరించాడని ఆరోపించారు. చీఫ్ సెక్రటరీ హైదరాబాద్‌న ఉంచి తనకు లేఖ అందిందని, మా కుటుంబ సభ్యుల పేరున ఉన్న భూమి ఇతరులదని, దానిని వారికి రిజిస్ట్రేషన్ చేయాలని ఒత్తిడి తెస్తూ బెదిరిస్తూ భయ



భ్రాంతులకు గురిచేసి బలవంతంగా మా పేరున భూమిని అవతల వ్యక్తి పేరున రిజిష్టర్ చేయించినాడన్నారు. ఒక మండల మెజిస్ట్రేట్ హోదాలో ఉంటూ మా సొంత భూ హక్కుల విషంలో పూర్తి అవగాహన ఉన్నప్పటికీ బలవంతంగా మా భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని, వెంటనే స్లాట్ బుక్ చేయాలని బెదిరించి మానసిక క్షోభకు గురిచేస్తూ తన కుమారుడితో స్లాట్ బుక్‌చేయించి రిజిస్ట్రేషన్ చేయించినాడన్నారు. గిరిజనుడైన నన్ను, ఒక ప్రజాప్రతినిధి అనికూడా మరిచి ఏకవచనంగా మాట్లాడుతూ కులం బుద్దులా అంటూ నన్ను అవమానపరిచేలా తహసీల్దార్ మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. అంతేగాకుండా తాను పొందిన రైతుబంధును కూడా తిరిగి ఇవ్వాలని వేధింపులకు గురిచేస్తున్నాడని, తనపై కక్షకట్టి వేధింపులకు గురిచేస్తున్న రఘునాథపల్లి తహసీల్దార్‌పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయడంతోపాటు వెంటనే విధుల్లో నుంచి సస్పెండ్ చేయాలని కోరారు.

## ఘనంగా పోలీస్‌కిష్టయ్య వర్ధంతి వేడుకలు

**జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :**

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు పోలీస్‌కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగా జనగామ చౌరస్తా వద్ద ముదిరాజ్ సీనియర్ నాయకులు పిట్టల కుమార్ నాయకత్వంలో మెపా ఆధ్వర్యంలో గురువారం ఘన నివాళులర్పించారు. మండల ముదిరాజ్ కులస్తులంతా కలిసి పోలీస్ కిష్టయ్య ముదిరాజ్‌చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి మాట్లాడుతూ పోలీస్‌కిష్టయ్య చేసిన సాహసం ముదిరాజ్ వ్యవస్థకు గర్వపడేలా చేసిందని తెలిపారు. సీనియర్ నాయకులు పిట్టలకుమార్ మాటాడుతూ రానున్న రోజుల్లో పోలీస్‌కిష్టయ్య వర్ధంతిని ప్రభుత్వం చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మెపా కన్వీనర్ ఇట్టబోయిన శ్రీనివాస్, కీర్తి వీరేందర్, మామిడి అంజయ్య, పిట్టల సురేష్, ముప్పిడి మల్లేశ్, పిట్టల సత్యం, పెండెల శ్రీనివాస్, ఉమేష్, అజయ్, జనగామ కౌన్సిలర్ దయాకర్, మల్లేశ్, నీల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**-బమ్మెరలో పోలీసుకిష్టయ్య వర్ధంతి వేడుకలు..:**

**-పాలకుర్తి..:**

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య 13వ



వర్ధంతి సందర్భంగా మండలంలోని బమ్మెర గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య, చిక్కుడు రాములు, తాగ్యరాజు, గ్రామ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నీరటి కొమురయ్య, బోయిని నర్సయ్య, బోయిని యాకయ్య, పందిబోయిన దర్శనం, అశోక్, దొంతరబోయిన ఉప్పలయ్య, సోమయ్య, సంపత్, వెంకన్న, యాకన్న, పసుల దేవయ్య, ఆంజనేయులు, రమేష్, పెద్దసోమయ్య, మాంకాలి పుల్ల య్య, మాడికంటి సుమన్, నీరటి శ్రీను, శోభన్, గణేష్, సుజాత పాల్గొన్నారు.

-రఘునాథపల్లిలో..:

పోలీస్ కిష్టయ్య 13వ వర్ధంతి సందర్భంగాగురువారం మండలకేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణం వద్ద ముదిరాజ్ మహాసభ మండల ప్రధాన కార్యదర్శి ఉత్తపు సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల ముదిరాజ్



కులస్తులంతా కలిసి పోలీస్‌కిష్టయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, యువజనసంఘం జిల్లా అధ్యక్షుడు ముప్పిడి మల్లేశ్, మండల యువజన విభాగం అధ్యక్షుడు దుస్సా పరశురాములు, సీనియర్‌నాయకులు మొగిలి అంజనేయులు, బోయిని కృష్ణ, మడికంటి యాదగిరి, పిట్టల సిద్దులు, దాసరి కమలాకర్, మొగిలి నరసింహులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు స్వయం ఉపాధిపొందే కోర్సులను ఎంచుకోవాలి

**జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :**

విద్యార్థులు, నిరుద్యోగులు స్వయం ఉపాధిపొందే కోర్సులను ఎంచుకోవాలని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. గురువారంజనగామ పట్టణంలోని చైతన్య పారామెడికల్ కాలేజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు మహ్మద్‌గౌస్ మొహియోద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి హాజరై మాట్లాడారు. జిల్లాకేంద్రంలో మొదటిసారిగా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండే వైద్య రంగంలో పరిసర ప్రాంత నిరుపేద విద్యార్థులు త్వరగా జీవితంలో స్థిరపడే విధంగా కళాశాలలో ప్రవేశపెట్టిన కోర్సులలో చేరి ఉపాధి పొందాలన్నారు. అతి తక్కువ నెలల వ్యవధిలోనే కోర్సును పూర్తిచేయడంతోపాటు ఆస్పత్రులలో సేవలందించుటలో మెలకువలు, కమ్యునికేషన్ స్కిల్స్ పొందుతూ కోర్సు పూర్తయిన తరువాత ఇంటర్మీడియట్ శాఖ ద్వారా ధ్రువీకరణ పత్రం అందచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు ఇలాంటి కోర్సులలో చేరి ఉపాధిపొందాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, వార్డుకౌన్సిలర్ సుధాసుగుణాకర్‌రాజు, లయన్స్‌జిల్లా గవర్నర్ కన్నాపరుశరాములు, జిల్లావైద్యాధికారి మహేందర్, డాక్టర్ సుగు ణాకర్‌రాజు, రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ లవకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.






## జూనియర్ కళశాలలో ఎయిడ్స్‌పై అవగాహన

మల్హర్‌రావు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళశాలలో గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా నోడల్ అధికారి, కళశాల ప్రిన్సిపాల్ దేవరాజు ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా అనేకమంది అనైతిక కార్యక్రమాల వల్ల ఎయిడ్స్ భారిన పడుతున్నారని, యువత ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత నైతిక విధానాలను అలవర్చుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పుట్ట మధు

మల్హర్‌రావు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త



మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన ఇండ్ల చంటయ్య, జంగిడి అశ్విత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం టిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈపరామర్శలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, రైతుసమన్వయ మండల అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ రావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు అయూబ్ ఖాన్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, నాయకులు తాజోద్దీన్, యాదగిరి రావు, బత్తుల తిరుపతి, డైరెక్టర్ ఎడ్ల సమ్మయ్య, గ్రాశాఖ అధ్యక్షుడు బూడిద సదానందం, సోషల్ మీడియా ఇంచార్జ్ అక్కినేని సుమన్, రాజేశ్వర్ రావు, లచ్చయ్య, రాజబాబు, శంకర్, తిరుపతి, రాజేందర్, సాగర్ తదితరులు ఉన్నారు.



## సత్తా చాటిన గురుకుల కళశాల విద్యార్థులు

కాటారం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల బాలుర కళశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి, రీజినల్ స్థాయి ఇగ్నైట్ పోటీలలో పాల్గొని వివిధ విభాగాల్లో గెలుపొంది సత్తా చాటారు. జిల్లా స్థాయి చెకుముకి పోటీల్లో కళశాల విద్యార్థులు హరిప్రసాద్, యాకుబ్, వరుణ్, హర్షిక్‌లు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి చెకుముకి పోటీలకు అర్హత సాధించారు. అలాగే రీజినల్ స్థాయి ఇగ్నైట్ పోటీల్లో 7కళశాలలు, 15పాఠశాలలు పాల్గొనగా, బహుమతుల్లో ద్వితీయ స్థానంలో నిలిచి, 16బహుమతులను గెలుచుకొని కళశాల విద్యార్థులు సత్తా చాటారు. 5విభాగాల్లో బాలురు రీజినల్‌లో ప్రథమ స్థానంలో నిలిచి ఈనెల 21 నుండి వరంగల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈసందర్భంగా చెకుముకి, ఇగ్నైట్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులను కళశాల ప్రిన్సిపాల్ హరిగోప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ సిరిసిల్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## మహదేవపూర్‌లో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ

మహదేవపూర్, డిసెంబర్ 1, (ప్రభాతవార్త




ప్రభుత్వ డిగ్రీ కళశాల మహదేవపూర్‌లో గురువారం రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ పోరిక రాజు ఆధ్వర్యంలో మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి-రామారావు, జెడ్పీటీసీ గుడాల అరుణ, సర్పంచ్ శ్రీపతి బాపుతో కలిసి అంతర్జాతీయ ఎయిడ్స్ నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. కళశాల నుండి విద్యార్థులు మహదేవపూర్ సెంటర్ వరకు ప్లకార్డులు చేతబూని ర్యాలీగా వెళ్లి నినాదాలు చేస్తూ మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేశారు. ఎయిడ్స్ వ్యాధికి మందు లేదని నివారణ ఒక్కటే మార్గమని, దీన్ని పారద్రోలే విధంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కళశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ జి.రమేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో రజిత, రమేష్, పర్శరాములు, విజయ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాజన్న, మహేష్, అశ్రా, రవీందర్, వేణుగోపాల్, భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.



## మావోల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి..

### -కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి

మల్హర్‌రావు, డిసెంబర్ 1, (ప్రభాతవార్త

మావోయిస్టుల కదలికలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండలంలోని మల్లారం గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని మావోయిస్టులకు, సానుభూతి పరులకు ప్రజలెవరు సహకరించ వద్దని అలాగే గ్రామాల్లో అనుమానస్పదంగా ఎవరైనా సంచరిస్తే అట్టి వ్యక్తుల సమాచారం అందజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూర్, కాటారం, మహాముత్తారం ఎస్ఐలు తనుగుల సత్యనారాయణ, సిహెచ్ శ్రీనివాస్, దాసరి సుధాకర్, జంగిలి రమేష్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది, డిస్ట్రిక్ గార్డ్ పోలీసులు పాల్గొన్నారు.



## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు

### -ఓఎస్‌డి గౌస్ ఆలం, డిఎస్‌పి రామ్మోహన్ రెడ్డి

మహదేవపూర్, డిసెంబర్ 1, (ప్రభాతవార్త

మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని ఓఎస్‌డి గౌస్ ఆలం, కాటారం డిఎస్‌పి గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీరసాగర్ గ్రామంలో మహదేవపూర్ సిఐ తెలబోయిన కిరణ్‌తో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌డి మాట్లాడుతూ..నేటి నుండి ఈనెల 8వరకు పిఎల్‌జిఏ వారోత్సవాలు ఉన్నందున మావోలకు ఎవరూ కూడా ఆశ్రయం ఇవ్వ వద్దని అన్నారు. ఒకవేళ ఆశ్రయం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ సంతోష్, ఏఎస్ఐ రాజేషం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ

మహాముత్తారం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త



మహాముత్తారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు వైద్యాధికారి డా.గోపినాథ్ తెలిపారు. కంటి వెలుగు, న్యూట్రీషన్, కుష్టి రోగులను గుర్తించడం మొదలగు వాటిపై రీవోరియోటేషన్ ట్రైనింగ్ తీసుకున్నారు. ఈకార్యక్రమంలో వారితో పాటు వైద్య సిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.



## రాజు కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

మహాముత్తారం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త

మహాముత్తారం మండలం దొబ్బలపాడు గ్రామంలో జరుపుల రాజు నాయక్ ఇటీవల మరణించగా గురువారం టిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు పరామర్శించి రాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారివెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్వచర్ల రాజు, రైతుబంధు ఛైర్మన్ మార్క రాము, టిఆర్ఎస్ మండల మహిళ అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి..

### -సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ గాయత్రి

మహాముత్తారం, డిసెంబర్ 1, (ప్రభాతవార్త

మహాముత్తారం మండలంలోని కస్తూరిబా కళశాలలో బాలికలకు గురువారం బాలల సంక్షేమాధికారి పర్యవేక్షణలో సఖి సెంటర్ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..స్త్రీలపై, బాలికలపై జరిగేటువంటి అన్ని హింసలకు సంబంధించి పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజంలో జరుగుతున్నటువంటి విషయాలపై అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఆపద సమయంలో తమకు తాము కాపాడుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో కస్తూరిబా ఉపాధ్యాయులతో పాటు బాలల పరిరక్షణ అధికారి జి.రాజ కొమురయ్య, ఔట్రీచ్ వర్కర్ సోషల్ కుమార్, ఐసీడిఎస్ సూపర్‌వైజర్ మమతో పాటు సఖి సెంటర్ కేస్ వర్కర్ పాల్గొన్నారు.



## ఎయిడ్స్ దినోత్సవం ఏకే విఆర్ విద్యార్థుల ర్యాలీ

భీమదేవరపల్లి,డిసెంబర్ 1, (ప్రభాతవార్త

ముల్కనూర్‌లో ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏకేవీఆర్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. గురువారం ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఏకేవీఆర్ ప్రిన్సిపల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో గడగడలాడించిన ఎయిడ్స్ వ్యాధి హెచ్‌ఐవీ వైరస్ ద్వారా సంక్రమణ చెంది వ్యాధి గ్రస్తులకు వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుందని వ్యాధి వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యాధి గ్రస్తులు తీసుకోవాల్సిన పోషకాహార పదార్థాలగురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులైన కుమారస్వామి, నరేష్ ఐలయ్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అక్రమ నిర్మాణాలు నిలిపేయాలని రోడ్డెక్కిన రైతులు

**-పశు వైద్యశాలకు అడ్డంగా నిర్మించిన గదులను తొలగించాలి**

**-తాసీల్దార్, పోలీస్‌స్టేషన్‌లో రైతుల ఫిర్యాదు**

**-నిర్మాణాలు చేపటట్మని సర్పంచ్ దేవేందర్ గౌడ్ వివరణ**



గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని పశు వైద్య శాల ఆవరణలో అక్రమంగా నిర్మా ణాలు చేపటట్వద్దని పెద్ద ఎత్తున రైతులు రోడ్డెక్కారు. గురు వారం ఆసుపత్రి ఆవరణలో రైతుల ఒదరూ ఏకమై నిరసన వ్యక్తం చేశారు. రైతులు చేపట్టిన నిరసన కార్య క్రమానికి వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యు లు ఎండి చోటేమియాలు సంఘీ భావం తెలిపారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ..గతంలో పశువుల ఆసుపత్రి సుమారు మూడు ఎకరా లకు పైగా విస్తీర్ణంలో ఉండేదని, ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి స్థలంలో ఎంపిడిఓ కార్యాలయం, ప్రభు త్వ వైద్యశాల, గ్రామ పంచా యతీ భవనాలు నిర్మిం చాలని దీంతో ప్రస్తుతం ఆసుపత్రికి కేవలం మూడు గుంటల స్తలం మా త్రమే మిగిలిందన్నారు. గతంలో నిర్మించిన గదులు కూడా అనం తరం పశు వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డితో కలసి రైతులు గణపురం ఎస్ఐ మ్యాక అభినవ్‌కు ఫిర్యాదు చేయగా ఈవిష యాన్ని తాసీల్దార్‌కు తెలియ జేయా లని ఆయన రైతులకు సూచిం చారు. రైతుల బృందం తాసీల్దార్ సతీష్ కుమార్‌ను కలిసి పరిస్థితి వివరిం చారు. ఈసందర్భంగా తాసీల్దార్ ఇలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు చేపడుతామని హామీ ఇచ్చారు.

**-ఎలాంటి నిర్మాణాలు చేపట్టం..**
**-సర్పంచ్ దేవేందర్ గౌడ్**

పశువుల ఆసుపత్రి ఆవరణలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టమని, కేవలం గేటు ఏర్పాటు చేసేందుకు ఫిల్లర్లు వేశామని సర్పంచ్ దేవేందర్ గౌడ్ తెలిపారు. ఇబ్బంది కల్గకుండా చూస్తామని సర్పంచ్ తెలిపారు.

## పోలీసుల అప్రమత్తం..

**-పిఏల్జీఏ వారోత్సవాల నేపథ్యం -అప్రమత్తంగా ఉండాలని టార్గెట్లకు నోటీసుల జారీ -సురక్షిత ప్రాంతాలకు భారీ వాహనాల తరలింపు -ముమ్మర వాహన తనిఖీలు**



చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

నేటి నుండి వారం రోజుల పాటు జరిగే పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ(పిఎల్‌జీఏ) వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వాహానాలను ముమ్మర తనిఖీలు చేపట్టారు. టార్గెట్ వ్యక్తులకు నోటీసులు జారీచేసి సురక్షిత ప్రాంతాల్లో తరలి వెళ్లాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. మండలంలోని వివిధ గ్రామాలలో భారీ యంత్రాలతో జరుగుతున్న పనులను నిలిపివేసి యంత్రాలను స్థాని పోలీస్‌స్టేషన్ ఆవరణకు తరలించారు. వాహానాల తనిఖీల సందర్భంగా అనుమానిత వ్యక్తుల వివరాలను నమోదు చేసుకొని వదిలి వేస్తున్నారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం అందించాలని ఎస్ఐ కృష్ణ ప్రసాద్ కోరారు.

## జిల్లా స్దాయి షూటింగ్ బాల్ క్రీడాకారుల ఎంపిక

మొగుళ్ళపల్లి, డిసెంబర్01, ప్రభాతవార్తః



మండలంలోని మొట్లపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆదర్యంలో జిల్లా స్దాయి సీనియర్ షూటింగ్ బాల్ క్రీడా కారుల ఎంపిక నిర్వహిం చారు. ఎంపికకు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షూటింగ్ బాల్ అసోసి యేషన్ జిల్లా అద వ్యక్షుడు గుత్తికొండ సాంబయ్య మాట్లాడుతూ.. క్రీడకారులు మంచి క్రీడా స్పూర్తితో ఆడి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్య క్రమం లో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జి. రాజయ్య, పిఈటిలు సురెష్, శ్రీకోటి. శ్రీలత, శ్రావణి, రవిందర్, వివిద క్రీడాకారులు పాల్గోన్నారు.

## ముదిరాజ్ ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య వర్ధంతి వేడుకలు

**-కిష్టయ్య చిత్రపటానికి నివాళులర్పించిన ఎస్ఐ అభినవ్**



గణపురం, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండలకేంద్రంలో తెలంగాణ మలిదశ తొలి అమరవీరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 13వ వర్ధంతిని ముదిరాజ్ మహసభ మండల అధ్యక్షుడు బోయిని సాంభయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ఐ మ్యాక అభినవ్ కిష్టయ్య చిత్రప టానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చాడ కిష్టస్వామి, జిల్లా కార్యదర్శి చాగర్తి లక్ష్మీ నారాయణ, ఉపసర్పంచ్ పల్లవేణి కృష్ణంరాజు. మాల భద్రయ్య, బొల్ల బాలకృష్ణ, తేలు రాంచందర్, అల్లం రవీందర్, జోడు ప్రదీప్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న వారికి పరామర్శ

భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త



హైదరాబాద్ ఫిలింనగర్ అపోలో ఆస్పత్రిలో ఇటివల గుండె చికిత్స చేసుకున్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంస్ధ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి తండ్రి గణపతిరెడ్డిని వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి గురువారం పరామర్శించారు. అదే విధంగా ఉపరితిత్తుల సమస్యతో హైదరాబాద్‌లోని విరంచి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భూపాలపల్లి టీబీజీకేఎస్ నాయకుడు కొక్కుల తిరుపతిని పరామర్శించారు. ఆమె వెంట జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ఉన్నారు.

## అపోహలు తొలగిద్దాం.. అవగాహన పెంచుకుందాం

మొగుళ్ళపల్లి, డిసెంబర్01, ప్రభాతవార్తః



ఎయిడ్స్ వ్యాదిపై అపోహలు తొలగించుకోని...మరింత అవగాహన పెంచుకొవాలని, హెచ్ఐవి అంటు వ్యాది కాదని, వ్యాది గ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని డా. సంధ్యరాణి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు, ఆరోగ్య ఉపకేంద్రాలలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకోని వైద్య సిబ్బంది గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. వ్యాది గురించి అందరికి పూర్తి అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి డిసెంబర్01ని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మోటే దర్మారావు, బెల్లం కొండ మాదవి శ్యాయ్ సుందర్ రెడ్డి, సిహెచ్‌వో వెంకట స్వామి, హెల్త్ ఎడ్యుకెటర్ రేష్మ, ప్రధానోపాద్యాయులు రమేష్, సూపర్ వైజర్ దయామని, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, ఎఎన్ఎంలు ఆర్. సునిత, సులోచన, రజిత, పాల్గోన్నారు.

## హెల్ప్‌లైన్ నెబర్‌లపై అవగాహన కల్గి ఉండాలి

**-చిట్యాల ఎంపిపి దావు వినోద**



చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

ఆకతాయిల భారి నుండి రోణ కల్పించేందుకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేసిందని, వాటిపై మహిళలు, బాలికలు అవగాహన కలిగి ఉండాలని ఎంపిపి దావు వినోద, మహిళ శక్తి జిల్లా కో-ఆర్డినేటర్ అనూష, సిడిపిఓ అవంతిలు అన్నారు. స్త్రీలపై జరుగుతున్న హింసలకు వ్యతిరేఖంగా అంతర్జాతీయ పక్షోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండలంలోని నవాబుపేట గ్రామంలో సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ-రత్నాకర్ రెడ్డి అధ్యక్షతన గురువారం అవగా హన సదస్సు నిర్వహించారు. సమావేశంలో సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, మహిళలు, పాల్గొన్నారు.

## కార్మికులు మరో సమ్మెకు సిద్దం కావాలి



కోల్‌బెల్ట్, డిసెంబర్ 01, ప్రభాతవార్త

11వ వేతన ఒప్పందం అమలు విషయంలో జరుగుతున్న జాప్యంను నిరసిస్తూ కార్మికులు మరో సమ్మెకు సిద్దం కావాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ కామెర గట్టయ్య అన్నారు. పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది జూలై నుండి 11వ వేతన ఒప్పందం అమలు కావాల్సి ఉండగా వాయిదా వేస్తూ కోలిండియా యాజ మాన్యం జాప్యం చేస్తుందని అన్నారు. డీపీ గైడ్‌లైన్స్ పేరుతో ఒక సీనియర్ కార్మికుడి వేతనం ఒక జూనియర్ అధికారి కంటే తక్కువ ఉండాలని ప్రతిపాదించటం హేయమైన చర్య అని అన్నారు. ఇలా చేయటం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందని, పెరిగిన ధరలకు అను గుణంగా వేతన సవరణ జరగాల్సి ఉండగా అందుకు విరుద్దంగా ప్రతిపాది ంచటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు దాసరి జనార్ధన్, శ్రీనివాస్, రాళ్లబండి బాబు, జయశంకర్;; లింగయ్య, వైకుంఠం, రవి, శ్రీధర్, చంద్రశేఖర్, లక్ష్మినారాయణ పాల్గోన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన పోలీసులు



భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త

భూపాలపల్లి మండలంలోని పలు ప్రాంతాల్లో గురువారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలను పురస్కరించుకొని పలు ప్రాంతాలలో భూపాలపల్లి ఎస్ఐ రామక్రిష్ణ ఆద్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామక్రిష్ణ మాట్లాడుతూ ప్రజాదరణ కోల్పోయిన మావోయిస్టులకు ప్రజలు సహకరించరాదని, గత 15 ఏళ్లుగా చత్తీస్‌గడ్‌కు మకాం మార్చిన మావోయిస్టులు ఆ ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారం ఉందన్నారు. వారి ఆచూకి తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన గండ్ర



చిట్యాల, డిసెంబర్ 1, ప్రభాతవార్త

మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన మృతుల కుటు ంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు గురువారం పరామర్శించారు. గుంటూరుపల్లి గ్రామానికి చెందిన కొతారి అనసూయమ్మ, చల్లగరిగ గ్రామానికి చెందిన ఇంచర్ల మల్లమ్మ, ముచినెపర్తి గ్రామానికి చెందిన ఎలిగేటి తిరుపతిరెడ్డి మృతి చెందగా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి వెంట చింతకుంట రామయ్య పల్లి సర్పంచ్ ముకిరాల మధు వంశీ కృష్ణ, చిట్యాల ఎంపిటీసీ అనిల్, నాయకులు నల్ల రాజిరెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి, రవీందర్ రెడ్డి, నరసయ్య, దొడ్డి కిష్టయ్య, గుమ్మడి సత్యం, కంచర్ల రాంబాబు, కార్తీక్, నాయకులు, ఉన్నారు.

# వివక్షతతోనే ఎయిడ్స్ నిర్మూలన

**- ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

సమాజంలో ఎయిడ్స్ పట్ల వివక్షతను తగ్గించినప్పుడే ఎయిడ్స్ వ్యాధిని సమూలంగా నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ కె. శశాంక అభిప్రాయం వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నుండి ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించి ఐఎంఏ హాలులో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివక్షతతోనే ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన అవుతుందని, ఎయిడ్స్ వ్యాధి వచ్చిన వారు మందుల కోసం ముందుకు రాలేకపో తున్నారని, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని దానిని అరికట్టే మార్గాలు ఉండ డం వలన ధైర్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఎయిడ్స్ వ్యాధి జాగ్రత్తల పట్ల సేవాభావం పెంపొందించుకోవాలని, వివక్షతతో చూడకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి హరీష్ రాజ్, సూపరింటెండెంట్ వెంకట్రాములు, వైద్యులు బిందు, అంబరీష, ఉమా గౌరి, మురళీధర్, వీరన్న, వైదేహి, సీతామహాలక్ష్మి, రామకృష్ణ, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ప్రసాద్, సర్వోదయ ప్రాజెక్టు మేనేజర్ సాలురాజ్, వెంకన్న, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# నూతన కలెక్టర్ కార్యాలయ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక**

*మహబూబాబాద్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

త్వరలో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రానున్న నేపథ్యంలో నూతనంగా నిర్మిస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న పనులను అధికారులతో కలిసి పరిశీలిస్తూ మొక్కలను ప్రణాళిక బద్ధంగా నాటాలని, ద్విచక్ర వాహనాలు నిలిపేందుకు పార్కింగ్ స్థలం ఉండేవిధంగా చూడాలన్నారు. భోజనాలు ఏర్పాటుచేసే స్థలం పద్ధతి ప్రకారంగా ఏర్పాటచేయాలని, అలాగే కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ హాలును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యాలయ గోడలపై జిల్లాలోని ప్రముఖ స్థలాలు, దేవాలయాలు, ప్రాజెక్టులు, అందమైన జలపాతాల చిత్రాలను ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తనేశ్వర్, సూర్యనారాయణ, రాజేందర్, సన్యాసయ్య, సుధాకర్, ఖుర్షీద్, శ్రీనివాసరావు, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, తహశీల్దారు నాగభవాని, తదితరులు పాల్గొన్నారు.



# పొదుపు గుణాన్ని అలవర్చుకోవాలి

*మరిపెడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరు పొదుపు గుణాన్ని అలవర్చుకొని ఆర్థికంగా స్థిరపడాలని మహబూబాబాద్ జిల్లా పోస్టల్ ఏఎస్పి సైదా నాయక్ కోరారు. గురువారం మండలంలోని తానంచెర్ల గ్రామంలో భూక్యా సుక్కి ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పాలసీలో మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును ఆయన చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పోస్టాపీసు ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోస్టాపీసు ద్వారా అందిస్తున్న పిఎంజెజెబివై పాలసీలో కేవలం ఒక సంవత్సరానికి 399 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా వర్తిస్తుందన్నారు. భూక్యా సుక్కి 399 రూపాయలు చెల్లించి ప్రమాద వశాత్తు మరణించడంతో నామినీ అయిన ఆమె కూతురు కళ్యాణికి 2 లక్షల రూపాయల చెక్కును అందచేసినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని తపాల పొదుపు ఖాతాలు తెరిచి తపాలా జీవిత పాలసీ, సుకన్య అభివృద్ధి ఖాతాలలో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐపిపిబి బ్రాంచ్ మేనేజర్ సంపత్, శివరాజ్, స్థానిక సర్పంచ్ శ్వేతా ముఖేష్, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు రామోజీ, దేవిక, మౌనిక, పాల్గొన్నారు.



# జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

*కురవి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

హైద్రాబాద్‌లో ఈ నెల 26, 27, 28 తేదీలలో నిర్వహించే అఖిల భారత జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఖాజా అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యలను పరిష్కారం కోసం చేస్తున్న కృషిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. సంక్షేమ పథకాలలో, ఉద్యోగ నియామకాలలో దివ్యాంగులకు 4 శాతం వాటా ఇస్తామని నేటికి అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేసి దివ్యాంగులు ప్రయాణ ించేందుకు వీలుగా రైల్వే భోగీలను పెంచాలన్నారు. అదేవిధంగా దివ్యాం గుల సమస్యల పరిష్కారం కోసం ఎన్పీఆర్డీ కృషి చేస్తుందన్నారు. ఈ కార్య క్రమంలో రడం గౌరమ్మ, కందిపాటి ఉమేష్, నరేష్, మల్లిఖార్జున్, మహేష్, మణెమ్మ, వెంకటేశ్వర్లు, ముత్తయ్య, వీరన్న, రవీందర్, పాల్గొన్నారు.




మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



# లాభసాటి పంటలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

*గార్ల, డిసెంబర్1 ప్రభాతవార్త:*

సాంకేతిక పరిజ్ఞానంతో లాభసాటి పంటలను సాగుచేసుకొని ఆర్థిక అభివృద్ధిని సాధించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్ రైతులకు సూచించారు. ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా మండల



కేంద్రంలో నరెడ్ల సోమయ్య పచ్చిరొట్ట సాగుతో పండించిన వరిపంట క్షేత్రాన్ని గురువారం మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, విస్తరణ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రసాయన ఎరువుల వాడకం పెరిగిపోయి భూసారం రోజురోజుకు క్షీణించి పోతుందని, అందుకు పచ్చిరొట్టసాగుచేసి భూమిని కలియదున్ని వరిని సాగుచేయడం ద్వారా నేలకు కావల్సిన కర్బన పదార్థం సమకూరుతుందన్నారు. దీంతో ఛీడపీడల నుండి పంటలను కాపాడుకోవడే కాకుండా చౌడునుండి రక్షించబడుతుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక ధిగుబడులు సాధించుకోవచ్చని తెలిపారు. ఆయిల్‌ఫాం సాగుకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, జీలుగు, జనుమును జిల్లాలో పెద్దఎత్తున రాయితీపై రైతులకు అందించడం జరిగిందని, పిఎం కిసాన్ ఈకెవైసిని వెంటనే చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతబంధు మండల కోఆర్డినేటర్ పానుగంటి రాధాకృష్ణ, సొసైటీ ఉపాధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, సొసైటీ డైరక్టర్లు, మండల విస్థరణ అధికారులు రాజశేఖర్, నాగరాజు, ప్రశాంత్, డీలర్లు, రైతులు, తదితరులున్నారు.

# మున్సిపాలిటీకి పేరొచ్చిందంటే కార్మికుల శ్రమ ఫలితమే

**- చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

స్వచ్ఛసర్వేక్షన్‌లో భాగంగా మున్సిపాలిటీ అద్భుతమైన ర్యాంకు సాధించిందని మున్సిపల్ చైర్మన్ డా॥ పాల్వాయి రాంమోహన్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ఫంక్షన్ హాలులో మున్సిపల్ పారిశుద్ధ్య, ఇతర సిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు తడి చెత్త, పొడి చెత్త డబ్బాలను సక్రమంగా వినియోగించుకునేలా సిబ్బంది ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలని ప్రతిరోజు చెత్త సేకరణ నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు కార్మికుల కృషి ఫలితంగా మున్సిపాలిటీ మంచి అభివృద్ధిలో ఉందని, ఇకముందు కూడా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్, కమీషనర్ ప్రసన్న రాణి, వార్డు కౌన్సిలర్లు ఎడ్ల వేణుమాధవ్, బోనగిరి గోపి రత్నం, సిబ్బంది ఫణి, మెప్మా డిఎంసి విజయ, శ్రీహరి, రాజేష్, లత, క్రాంతి, సిఎల్‌ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# బిసిల్లారా ఏకం కండి

**- హక్కులకై నినదించి పోరాడుదాం**

**- జాతీయ బిసి సంక్షేమ సంఘం**

**రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

బిసిల్లారా ఏకం కండి – హక్కులకై నినదించి పోరాడుదాం అని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. గురువారం జిలాఖ్ల కేంద్రంలోని పూలె జంక్షన్‌లో ఏర్పాటుచేసిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ బిసిల బ్రతుకులు అంధకారంలోకి నెట్టివేయబడుతున్నాయన్నారు. గత కొన్నేళ్లుగా బిసిలు తమ హక్కులకై పోరాటం చేస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం బీసిల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 119 బిసి కులాల్లో క్రిమిలేయర్ విధానాన్ని అమలుచేస్తూ బిసిల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి వదిలి శ్రీకాంతాచారి బలదానం సాక్షిగా బిసిల హక్కులను కాలరాస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశ రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముకగా ఉత్పత్తి శ్రేణి వర్గాలుగా ఉన్న బిసిలకు దామాషా ప్రకారం అన్ని హక్కులు కల్పించకపోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. చదువుకున్న బిసి యువత ఉపాధి లేక ప్రభుత్వం ఇచ్చే ఋణాలు రాక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని స్పందించని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని ఖండిస్తున్నామన్నారు. బిసిల అభివృద్ధికి, నిధుల కేటాయింపు, సంక్షేమం అన్ని కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. అందుకే బిసిల ఐక్యతే ధ్యేయంగా రాబోయే రోజుల్లో బిసిల హక్కులకై కార్యాచరణ రూపొందించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందె భాస్కర్, సాగర్ రామరాజు, తోట సురేష్, అవేత్, మైథం వీరన్న, ప్రభాకర్, రాము, శ్రీకాంత్, గోగుల సురేష్, కుమారస్వామి, బొమ్మరాజు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# వాహన బ్యాటరీల దొంగల ముఠా అరెస్టు

**పాలకుర్తి, డిసెంబరు1 ప్రభాతవార్త :**

రోడ్డుపై పార్కింగ్ చేసిన వాహనాల బ్యాటరీలను దొంగిలించిన దొంగల ముఠాను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు పాలకుర్తి సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు. గురువారం పాలకుర్తి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలానికి చెందిన కందుకూరు గోపిచంద్, ఊడుగు చరణ్, సాగా అఖిల్ ఈ ముగ్గురు ఒక ముఠాగా ఏర్పడి వారి యొక్క వ్యక్తిగత అవసరాలకు జల్సాలకు అలవాటుపడి రోడ్డుపై పార్కింగ్ చేసిన ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల బ్యాటరీలను దొంగిలించి వ్యక్తిగత అవసరాలను తీర్చుకోవచ్చునని ఒక పథకం ప్రకారం కొద్దిరోజులుగా జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం, దేవరుప్పుల మన్‌పహాడ్ గ్రామాలతోపాటు సూర్యాపేట జిల్లా మోత్కూరు గ్రామంలో కూడా వీరు దొంగతనాలు చేసి అట్టి దొంగిలించిన బ్యాటరీలను అమ్ముకునే వారని తెలిపారు. ఇదిఇలా ఉండగా గురువారం ఉదయం ఎస్ఐ తన సిబ్బందితో కామారెడ్డిగూడెంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా పైన తెలిపిన వ్యక్తులు అనుమానాస్పదంగా ఒక ఆటోలో ప్రయాణిస్తు పోలీసులను చూడగానే పారిపోయే ప్రయత్నం చేయగా వారిని పట్టుకుని విచారించగా పైన తెలిపినట్లు వారు నేరాలు చేశామని, వారు ప్రయాణిస్తున్న ఆటోలో వారు దొంగిలించిన ఏడు బ్యాటరీలను కూడా స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దొంగల ముఠాను పట్టుకున్న దేవరుప్పుల ఎస్ఐ ఎం.రమేష్, హెడ్‌కానిస్టేబుల్ సదయ్యా, కానిస్టేబుల్ యాకూబ్, అశోక్, రాకేష్‌లను వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం, వర్ధన్నపేట ఏసీపీ శ్రీనివాసరావులు ప్రత్యేకంగా అభినందించారు.




# తొర్రూరు వార్త

# కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఎన్నిక

**జనగామ, డిసెంబరు1 ప్రభాతవార్త :**

టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో జనగామ నియోజకవర్గ పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష్‌రెడ్డి సూచనల మేరకు ఓబీసీసెల్ జనగామ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, జనగామ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొన్నె మహేందర్‌రెడ్డి అధ్యక్షతన జనగామ మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా వట్నాల రామకృష్ణ, గుజ్జుల మధు, యండి.సర్వర్, రేపాల కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సలేంద్ర శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా కశిరెడ్డి మల్లారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా నాయకులు బడికె కృష్ణ, కట్టకృష్ణ, నామాల రాజు, జనగామ మండల సోషల్ మీడియా కన్వీనర్ యాసారపు పరుశరాములు, ఎల్లంల గ్రామ అధ్యక్షుడు బిర్రు నరసింహులు, వెంకిర్యాల గ్రామ అధ్యక్షుడు మద్దెల ప్రసాద్, మరిగడి ఉపసర్పంచ్ కూరాకుల నాగరాజు, మరిగడి పెద్దతండా గ్రామ అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్,కుర్రెముల రవి, బత్తిని నిఖిల్, మునిగె కళ్యాణ్‌కుమార్ గుగులోతు శర్మ పాల్గొన్నారు.



# గీతా వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి

**నెల్లికుదురు,డిసెంబర్ 1,ప్రభాతవార్త**

తాడిచెట్టు పైనుండి పడి గాయాలైన వారికి రాష్ట్రప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని గీతావృత్తి పనివారల సంఘం జిల్లా కార్యదర్శి చిర్ర వెంకన్నగౌడ్ డిమాండ్ చేశారు.గురువారం మండలంలోని శ్రీరామగిరిలో ఇటీవల తాడిచెట్టు పైనుండి పడి గాయాలైన గొల్లపెల్లి రామనాథంను పరామర్శించి,ఆర్థిక సహాయం అందచేశారు.అనంతరం మాట్లాడుతూ.....ఏలాంటి షరతులు లేకుండా వృత్తినే జీవనాధారంగా నమ్ముకుని ప్రమాధవశాత్తు ఈలాంటి సంఘటనలు సంభవిస్తే తక్షణ సహాయంగా రూ.2లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సొసైటీ అధ్యక్షులు గొల్లపెల్లి నర్సయ్య,సీనియర్ నాయకులు యాదగిరి,జిల్లా నాయకులు బత్తిని నవీన్,అజయ్‌గౌడ్,మడుత సుజన్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.



# నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**పాలకుర్తి, డిసెంబరు1 ప్రభాతవార్త :**

ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి) పేరుతో రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలో ప్రవేశపెట్టిన కార్యక్రమంపై వేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీని రద్దుచేయాలని శుక్రవారం డీఈవో కార్యాలయం ముందు చేపట్టే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చిదురాల శ్రీనివాస్, ఎండి.షరీఫ్‌లు కోరారు. గురువారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ జిల్లా అకాడమిక్ టాస్క్‌ఫోర్స్ (డీఏటీఎఫ్) పేరిట మరొక పర్యవేణ వ్యవస్థ ఏర్పాటుకు నిర్ణయించడం జరిగిందని ఉపాధ్యాయులకు క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పట్టించుకోకుండా పరిష్కరించకుండా కేవలం ఉపాధ్యాయులను తప్పుపట్టే చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇట్టి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి ఏర్పాటు చేసిన జిల్లా అకాడమిక్ టాస్క్‌ఫోర్స్ కమిటీలను రద్దుచేసి ఖాళీపోస్టులు భర్తీచేసి పాఠశాల పరిస్థితులు మెరుగుపరచాలని అన్నారు.

# ఉద్యమంలో తొలి అమరుడు కిష్టయ్య : ఎస్సై పత్తిపాక జితేందర్

**నెల్లికుదురు,డిసెంబర్ 1,ప్రభాతవార్త**

పోలీస్ వృత్తిలో ఉండి స్వరాష్ట్రం కోసం చేపట్టిన తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు పుట్టకొక్కుల కిష్టయ్యను తెలంగాణ ప్రజలు మరిచిపోలేరని స్థానిక ఎస్సై పత్తిపాక జితేందర్ అన్నారు.గురువారం ఈ మేరకు మండల కేంద్రంలో ముదిరాజ్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కిష్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు.ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న,ముదిరాజ్ సొసైటీ నాయకులు ప్రధాన కార్యదర్శి గువ్వ శ్రీనివాస్,నైనాల సొసైటీ మాజీ అధ్యక్షులు నారబోయిన ఎల్లయ్య,మునిగలవీడు సొసైటీ అధ్యక్షులు దుస్సా యాకయ్య,వజ్జల యాదగిరి,పోలీసు వెంకట్‌రెడ్డితోపాటు పాల్గొన్నారు.



# వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య

**జనగామ టౌన్, డిసెంబరు1 ప్రభాతవార్త :**

జనగామ పట్టణంలో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాలపడిన సంఘటన గురువారం వెలుగుచూసింది. మృతుడి భార్య బండ లక్ష్మీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ పట్టణంలోని కురుమవాడకు చెందిన బండ మధు (38) మద్యానికి బానిసయ్యాడని, పిల్లలను అమ్మగారిల్లు అయిన పట్టణంలోని సంజయ్ నగర్‌లో ఉంచి తాను హైదరాబాద్‌కు పనికోసం నాలుగురోజుల క్రితం వెళ్లినట్లు తెలిపారు. కాగా, గురువారం ఉదయం కొడుకు వరుస అయిన బండసంపత్ ఉదయం ఫోన్‌చేసి తనభర్త మధు బయటకు రాలేదని, సంపత్ తలుపులు పగులగొట్టి చూడగా తనభర్త ముందు రూములో దూలానికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపాడన్నారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బండ మధు బుధవారం రాత్రి సమయంలో ఉరివేసుకుని ఉంటాడని, మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు చేయగా ఎస్ఐ రఘుపతి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# ఎయిడ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దాలి - డా॥ రవి

**మరిపెడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

మరిపెడ మండలాన్ని ఎయిడ్స్ రహిత మండలంగా తీర్చిదిద్దిందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రాథమిక వైద్యాధికారి రవి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదన్నారు. ఈ వ్యాధి నిర్మూలనకు గ్రామాలతో పాటు గిరిజన తండాలలో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సౌజన్య, కోటేశ్వరి, కృష్ణ, శోభ, సుధాకర్, సోములు, బిచ్చానాయక్, చంద్రకళ, పద్మ, తులసి, శ్రీదేవి, నాగమణి, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు గ్రామసర్పంచ్ టై,బెల్టుల అందచేత

**జఫర్‌గడ్, డిసెంబరు1 ప్రభాతవార్త :**

మండలంలోని కూనూరు ఉన్నత పాఠశాలతోపాటు ప్రాథమిక పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న సుమారు 450మంది విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్టు, బ్యాడ్జీలను గ్రామసర్పంచ్ ఇల్లందుల కుమార్ విరాళంగా అంద చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద విద్యార్థులకు రూ.30వేల విలువైన టై,బెల్టులను అందచేయడం అభినందనీయం అన్నారు. కార్యక్రమ ంలోఎ స్ఎంసీ చైర్మన్ ఎల్లాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్‌రెడ్డి, ఎస్ఎంసీ సభ్యులు రాజిరెడ్డి ఉపాధ్యాయులు రమేష్‌బాబు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, అనిల్‌కుమార్, సిరాజుద్దీన్, వేణు, విజయశ్రీ, స్వరూపరాణి, కరుణ, శంకర్, యాదగిరి, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ - డిఎస్పీ రఘు

**కురవి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

సీరోలు మండలంలోని సీరోలు పోలీస్ స్టేషన్‌ను తొర్రూరు డిఎస్పీ రఘు గురువారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణాన్ని పరిశీలించి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో పాటు, ఆయుధ సామాగ్రి యొక్క వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీసులు స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా వారికి సరైన సమాధానం అందించి వారి వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ తనిఖీలో మరిపెడ సిఐ సాగర్, సీరోలు ఎస్సై నరేష్, రైటర్ మహిపాల్, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీకే ప్రజల ఆదరణ

*గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

సిఎం కెసిఆర్ నేతృత్వంలో రా ష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్న టిఆర్ఎస్ పార్టీనే ప్రజలు ఆదరిస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గూడూరులోని ఎస్సీ కాలనీలో పార్టీలో చేరికల సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని వారిని కంటికి రెప్పలా కాపాడుకోవడమే తమకు ముఖ్యమని అన్నారు. రా ష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి టిఆర్ఎస్ ప్రభుత ్వం కృషి చేస్తున్నదని, సిఎం కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా ఉంటున్నాయన్నారు. ఈ సందర్భంగా గూడూరు ఎస్సీ కాలనీ, చంద్రగూడెం ఎస్సీ కాలనీ నుండి సుమారు వంద మంది కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు టిఆర్ఎస్ మండల కార్యదర్శి నూకల సురేందర్ ప్రకటించగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, జలగం సంపత్‌రావు, ముక్కా లక్ష్మణ్‌రావు, కోఆప్షన్ సభ్యుడు రహీం, వి.కటార్‌సింగ్, చీదరు వెంకన్న, తండ శ్రీహరి, నర్సింహనాయక్, విజయ్, శివ, హరీష్, ఎల్లయ్య, యాకయ్య, నీలం సతీష్, వెంకట్రాంనర్సయ్య, కత్తి అశోక్ పాల్గొన్నారు.



## డబుల్‌బెడ్‌రూంకు రూ.5 లక్షలివ్వాలి

*గూడూరు, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

డబుల్‌బెడ్‌రూం పథకం కింద స్వంత స్థలాల్లో ఇళ్లు కట్టుకునే వారికి రూ.3 లక్షలు కాకుండా దానిని రూ.5లక్షలకు పెంచాలని, ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు వెంటనే ఐటిడిఎ ద్వారా ఇళ్ల మంజూరికి చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ కల్తి వీరస్వామి, రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్‌లు డిమాండ్ చేసారు. గూడూరులో గురువారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరులో ఆదివాసీల పట్ల వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. అనేక గ్రామాల్లో ఆదివాసీలకు ఉండడానికి సరైన ఇండ్లు లేక అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ కార్యక్రమం కింద ఏజెన్సీలో ఇప ్పటి వరకు సర్వే చేయని పోడు భూములను అటవీ అధికారులు వెంటనే సర్వే చేపట్టాలని, ఇప్పటికే సర్వే చేసిన భూములకు ప్రభుత్వం వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, నరేష్, శ్రీశ్రీను, మల్లేష్, మహేందర్, వజ్జయ్య, వీరస్వామి, భిక్షం పాల్గొన్నారు.



## ట్రాఫిక్ ఐలాండ్‌ను ఏర్పాటు చేయాలి

*కేసముద్రం, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

కేసముద్రం పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలో ఉన్న పొట్టి శ్రీరాములు సెంటర్లో ట్రాఫిక్ ఐలాండ్‌ను ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలంగాణ వాచ్‌డాగ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డిట్యాల వీరన్న డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు సెంటర్‌లో గురువారం సంస్థ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సెంటర్‌లో ఇప్పటికే ఎన్నో వాహనాలు ప్రమాదానికి గురై ఎందరో తీవ్రంగా గాయపడి ఆసపత్రుల పాలయ్యారన్నారు. తాజాగా ఇద్దరు వ్యక్తుల ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టిన ప్రమాదంలో వారు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. సెంటర్‌లో ఒకవై పు నుండి వచ్చే వాహనాలు మరోవైపు నుండి వచ్చే వారికి దగ్గరికి వచ్చే ంతవరకు కనిపించడం లేదని, అందువల్లనే ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయన్నారు. వాహనాలు కనిపించకుండా ఉన్న అడ్డంకులను తొలిగించి రోడ్డును విశాలంగా చేసిన అనంతరం ట్రాఫిక్ ఐలాండ్‌ను ఏర్పాటు చేయా లని, తద్వారా ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోసల జవహర్‌లాల్, మిడతపల్లి ప్రకాష్, గొట్టం దామోదర్, సుభాస్, సురేష్, ప్రతాప్ బాదావత్ శంకర్, బానోతు ప్రసాద్, పాల్గొన్నారు.



## బాలికలకు డిక్షనరీలు అందజేత

*కేసముద్రం, డిసెంబర్ 1, ప్రభాతవార్త*

జిల్లాస్థాయి సైన్స్‌ఫేర్‌లో ప్రథమస్థానం సాధించిన ఇనుగుర్తి సాంఘీక సంక్షేమశాఖ గురుకులం బాలికలు క్రీస్తుజ్యోతి, హంసికలకు అమ్మనాన్న ఛారిటబుల్ ట్రస్టు నుండి ఇంగ్లీష్ డిక్షనరీలను బహుకరించారు. ఈ సందర్భంగా గురుకులం ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గంజి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ తల్లి ఉపేంద్రమ్మ జ్ఞాపకార్థం గురుకులం బాలికలకు డిక్షనరీలు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభను ప్రదర్శించే విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఎల్లవేళలా ప్రోత్సాహముంటుందని అన్నారు. ఈ ఇద్దరు బాలికలే కాకుండా గురుకులంలో ఇంకా ప్రతిభను ప్రదర్శించే బాలికలకు కూడా బహుకరించాలని మరికొన్ని డిక్షనరీలను ఆయన ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులను పటిష్టంగా నిర్వహించాలి

*గార్ల, డిసెంబర్1 ప్రభాతవార్త:*

పంచాయితీ పరిధిలో పారిశుద్ధ్య పనులను పట్టిష్ఠంగా నిర్వహించాలని డిఎల్‌పిఓ గంగాభవాని అన్నారు. గురువారం స్థానిక మేజర్ పంచాయితీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీచేసి పలు సూచలను చేశారు. అనంతరం తహశీల్దార్ బజార్, బెస్తబజారులలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిఓ, కార్యదర్శి కుమారస్వామి,లతో కలిసి పరిశీలించారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఇంటిలో తడి, పొడిచ్తెతను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటిలోని చెత్తను రోడ్లపై వేయకుండా పంచాయితీ బండ్లను సద్వినియోగం చేసుకొని పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు ఇంటి పరిసరాలలో మురుగు నీరు నిలువలేకుండా చూసుకోవాలని, దోమతెరలను ఉపయోగించి దోమల భారినుండి రక్షించుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక అంగన్‌వాడి సెంటర్లను సందర్శించి రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకొని తగు సూచనలు చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని. పిల్లల ఎదుగుదలను, ఆరోగ్య పరిస్థితులను పరిశీలిస్తు పోషక విలువలున్న ఆహారం అందించేలా చూస్తు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, ఎంపిఓ, కార్యదర్శి కుమారస్వామి, బిల్‌కలెక్టర్ కిషోర్, అంగన్‌వాడి టీచర్లు కృష్ణకుమారి, సిబ్బంది, తదితరులున్నారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## అభివృద్ధికి సహకరించాలి

### - జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు

*మరిపెడ, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ అన్ని హంగులతో అభివృద్ధి చెందడానికి అధికారులకు ప్రజలు సహకరించాలని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు కోరారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీ కేంద్రంలో చేపడుతున్న వివిధ రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలన్నారు. సకాలంలో ఇంటి, నల్ల, వ్యాపార లైసెన్సుల ఫీజులు చెల్లించి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర కుమారి, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## వీరభద్రుని హుండీ ఆదాయం 33.64 లక్షలు

*కురవి, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి ఆలయంలో ఆలయ పరిశీలకులుగా కవిత ఆధ్వర్యంలో గురువారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి, అమ్మవారి హుండీ లెక్కింపును గణపతి ట్రస్టు సభ్యులు లెక్కించారు. స్వామివారి హుండీ ఆదాయం 26 లక్షల 82 వేల 74 రూపాయలు, అదేవిధంగా అమ్మవారి హుండీ ఆదాయం 6 లక్షల 82 వేల 379 రూపాయలు వెరసి మొత్తం 33 లక్షల 64 వేల 453 రూపాయలు స్వామివారి హుండీ లెక్కింపు ద్వారా వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బదావత్ రాము నాయక్, సిబ్బంది రవి, జగన్, మహేష్, తిలక్, తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాయిని వీరేందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల జాతీయ సేవాపథకం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలన అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి భయంకరమైన ఎయిడ్స్ భూతాన్ని ప్రపంచం నుండి తరిమి కొట్టాలంటే ప్రజల్లో ఎయిడ్స్‌పై భయాన్ని పోగొట్టి అవగాహనకు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవింద్, సుధాకర్, గుండమల్ల మధు, అశోక్, సత్తిరెడ్డి, రాజేందర్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఓటరునమోదుపై ఎలక్ట్రోల్ అబ్జర్వర్ సంతృప్తి

## ఓటరునమోదు మార్పులు చేర్పులు వందశాతం పూర్తిచేయాలి

## ఎలక్ట్రోల్ అబ్జర్వర్ శ్రీదేవి ఐఏఎస్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ఓటరు నమోదుపై జిల్లాలో చేపట్టిన కార్యక్రమాల గురించి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఎలక్ట్రోల్ అబ్జర్వర్ శ్రీదేవి ఐఏఎస్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్యతో కలిసి ఓటరు నమోదుపై ఈఆర్వోస్, ఏఈఆర్వోస్, బూత్‌లెవల్ అధికారులతో ఎలక్ట్రోల్ అబ్జర్వర్ శ్రీదేవి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో చేపట్టిన కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించి రాష్ట్ర ఎన్నికల సంఘం చేపట్టిన కార్యక్రమాలను నూరుశాతం లక్ష్యం చేరాలని అన్నారు. ఓటరు జాబితా పేరు చేర్పులు నమోదు మార్పులు చనిపోయిన ఓటరు, ఓటరు వివరాలు అడ్రస్ చేంజ్ తదితర అంశాలను పక్కాగా అప్డేట్ చేయాలన్నారు. 18సంవత్సరాలు నిండి వారు ఓటరు నమోదుకు ఓటరు హెల్ప్‌లైన్, గరుడ, ఎన్వీఎస్పీ తదితర యాప్‌ల ద్వారా కూడా ఓటర్ నమోదు వివరాలు మార్పులు తదితర విషయాలు నమోదు చేసుకోవచ్చని ఆమె కోరారు. జనగామ, పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాల వారీగా ఈఆర్వో, ఎఈఆర్‌ఓఎస్ మాట్లాడారు. ఓటరు నమోదు కార్యక్రమం ఎలా జరుగుతుంది అనే అంశంలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె జిల్లా ఓటరు నమోదుపై సంతృప్తి వ్యక్తంచేశారు. జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లలో చైతన్యం పెంచేందుకు క్షేత్రస్థాయిలో పక్కాగా ప్రచారం నిర్వహిస్తూ గ్రామపంచాయతీలలో సభలు, బూత్‌లెవల్ అధికారులతో సమావేశాలు నిర్వహించామని, ఓటరు నమోదు ప్రక్రియ మార్పులు చేర్పులు స్పెషల్ సమ్మరీ రివిజన్ తదితర కార్యక్రమాలపై ప్రత్యేకంగా శ్రద్ద వహించి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఆమెకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఈఆర్వోస్ రాధిక, మధుమోహాన్, కృష్ణవేణి, జి.రాంరెడినడ, ఏఈఆర్స్ ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాస్, జిల్లాలోని బీఎల్‌ఓస్ సూపర్‌వైజర్లు, బీఎల్‌ఓస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీవో కార్యాలయంపై కమీషనర్ కన్నెర్ర

## అవినీతికి కేరాఫ్ వరంగల్ రవాణా శాఖ

## అక్రమాలపై బుద్ధిమారని ఉన్నతాధికారులు

## 14 మంది హోమ్‌గార్డులు కమీషనర్‌కు అటాచ్

## స్పెషల్ బ్రాంచ్ అధికారుల నివేదికతో కమీషనర్ కన్నెర్ర

**ప్రభాతవార్త ప్రతినిధి- వరంగల్:**

అవినీతికి కేరాఫ్ వరంగల్ రవాణా శాఖా కార్యాలయం అవినీతి అక్రమాలలో నెంబర్ వన్‌గా నిలుస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుంచి అభివృద్ధి ఇప్పుడే నోచుకుంటున్న సమయంలో వరంగల్ రవాణా శాఖ అభివృద్ధిని కుంటు పరుస్తూ యావత్ తెలంగాణలోనే అక్రమాలకు వరంగల్ రవాణా శాఖా కార్యాలయం అగ్రభాగాన నిలుస్తుంది. గత కొద్ది రోజుల నుండి వార్త దినపత్రికలో ప్రచురితమైన లారీకి లక్ష ప్రజలకు శిక్ష, చుక్క పడకుంటే చుక్కలే అనే కథనాలపై ఎట్టకేలకు స్పందించి స్పెషల్ బ్రాంచి అధికారులు ఆర్టీవో కార్యాలయంపై దృష్టి సారించి సమాచారం సేకరించడం జరిగింది. స్పెషల్ బ్రాంచి అధికారులు నివేదికను వరంగల్ పోలీస్ కమీషనర్ తరుణ్ జోషికి సమర్పించారు. దీనిపై స్పందించి సీపీ ఆయా శాఖ అధికారులు, హోమ్‌గార్డేలపై ప్రత్యేక దృషిసారించి దర్యాప్తు జరిపినట్లు సమాచారం.

**14మంది హోమ్‌గార్డులు కమీషనర్‌కు అటాచ్...**

అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అర్టీవో కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న హోమ్‌గార్డులపై కమీషనర్ కన్నె ్రచేశారు. ఏకంగా 14మంది హోమ్‌గార్డులను రవాణా శాఖ కార్యాలయం నుంచి బదిలీ చేసి కమీషనర్‌కు అటాచ్ చేసుకోవడం జరిగింది. రవాణా శాఖ అధికారులపై కమీషనర్ ప్రత్యేక నిఘా పెట్టాలరు. అవినీతి అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు.




# వైద్యాధికారలతో సమావేశమైన డిఎం అండ్ హెచ్‌వో



**ఏటూర్‌నాగారం, డిసెంబర్ 1 , ప్రభాతవార్త:** స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో ములుగు జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య జిల్లాలోని వైద్యాధికారులు మరియు సూపర్ వైజర్లతో జాతీయ కుష్టు నిర్మూలణ , కంటి వెలుగు కార్యాక్రమాలపై గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ డిసెంబర్ 6 నుంచి 22వ తేదీ వరకు ఆశా కార్యకర్తలు ఇం టింటి సర్వే నిర్వహించి కుష్టు వ్యాది గ్రస్థులను గుర్తించి అట్టి వారిని వైద్య పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రానికి పంపించాలని సూచించారు. కుష్టు వ్యాధిని సకాలంలో గుర్తించినట్లయితే వైద్యం ద్వారా నిర్మూలించడం సులువవుతుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం ఆధికారులను వారి వారి కార్యమ్రాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. జనవరి నెలలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభమయ్యే కంటి వెలుగు -2 ప్రోగ్రాం విజయవంతం చేయడానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా ముందస్తు ప్రణాళికలు సిద్దం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ విపిన్, జిల్లా టీబీ అండ్ లెప్రసీ ప్రోగ్రాం అధికారి డా. రవీంధర్, జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి మంకిడి వెంకటేశ్వర్లు, ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రాం మేనేజర్ ఆర్.మహేందర్, ఎల్‌సిడిసీ సర్వే శిక్షణాధికారి సంజీవరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, డీపిఎంవో, హెల్త్ ఎడ్యుకటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్‌డమ్ విద్యార్థికి ర్త్రాషస్థాయి బహుమతి

**నర్సంపేట, డిసెంబర్ 1, ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వ పోస్టల్ విభాగం ద్వారా నూతన పోస్టల్ స్టాంపుల కొరకు తెలంగాణ రాష్ట్రం విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజ్‌డమ్ హైస్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు దీన్ దయాల్ స్పర్శ్ యోజన స్కీమునకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ జావెద్ తెలిపారు. 8వ తరగతికి చెందిన అల్లి అర్జున్, కటంగూరు చరణ్యలు భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న నూతన స్ట ాంపుల తయారీలో భాగంగా కొత్త స్టాంపును తయారు చేసి దాని ప్రాజెక్టు రిపోర్టును ఉత్తమంగా సమర్పించనందుకు గాను వీరిని స్కాలర్షిప్‌కు ఎంపిక చేసినట్లు పోస్టల్ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తద్వారా అన్ని రంగాల్లో రాణించగలరని వారు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వీరిని పాఠశాల కరస్పాండెంట్ జహంగీర్, డైరెక్టర్ జావేద్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, పోస్టల్



ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ పోస్ట్ మాస్టర్ దార్ల రాజేందర్, అకాడమిక్ ఇచంఆర్జి రహీమోద్దిన్, గైడ్ టీచర్స్ రవీందర్, కుమారస్వామి, ఇలియాస్, రోహిణి, సుహాసినిలతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు జరిగేలా చర్యలు తీసుకోవాలి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, డిసెంబర్ 01, ప్రభాతవార్త:**

జిల్లాలో ధాన్యం కొనుగోలు జరిగే విధంగా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదేశించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రతి కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారని, ధాన్యం కొనుగోలు జరుగుతున్నట్లు రైతులకు తెలియపర్చాలన్నారు. ఈ సమీక్షలో అధికారులు సన్యాసయ్య, ఖుర్షీద్, ఛత్రునాయక్, సూర్యనారాయణ, నర్సింగరావు, కృష్ణవేణి, నారాయణరెడ్డి, నళిని నారాయణ, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

**దళితబంధు లక్ష్యాలను పూర్తి చేయాలి**

నిర్ధేశించుకున్న దళిత బంధు లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఎంపికైన లబ్ధిదారులు చేసుకున్న పథకాలను వారికి అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సన్యాసయ్య, బాలరాజు, సుధాకర్, రామకృష్ణ, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

# పూర్తయిన డబుల్ బెడ్ రూంలను లబ్ధిదారులకు అందజేయాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

ఈనెలాఖరులోగా జిల్లాలోని పూర్తిస్థాయిలో నిర్మాణమైన డబుల్‌బెడ్ రూం ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంకు కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధ్యక్షత వహించగా ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ఈనెలఖరుకు లబ్ధిదారులకు అందజేయాలని అధికారులకు సూచించారు. రాబోయే కొత్త సంవత్సరంలో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం నింపేలా కృషి చేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో జిల్లా అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, జాయింట్ కలెక్టర్ స్వర్ణలత, మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గోన్నారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన

**టేకుమట్ల, డిసెంబర్ 01, ప్రభాతవార్త**

నేటి సమాజంలో జరుగుతున్న స్త్రీల పై హింసలకి వ్యతిరేకంగా అంతార్జాతీయ పక్షత్సవాల్లో భాగంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అనుమతితో జిల్లా సేంక్షేమ శాఖ అధికారి అనుమతితో జిల్లా సంక్షేమ శాఖ అధికారి పర్యవేక్షణలో మహళ అభివృద్ది శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో రాఘవరెడ్డిపేట గ్రామములో అంగవ్వాడి టీచర్లు వనమాల దూడపాక నిర్మల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఐడిసిడిఎస్ సూపర్‌వైజర్ సరోజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్త్రీలపై. బాలికలపై జరిగేటటువంటి అన్ని హింసలకు సంబంధించి పిల్లలకి అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలకు సంబంధించి 1098 హెల్ప్ లైన్ నెంబర్ గురించి, మహిళలకు సంబంధించి 181 హెల్ప్ లైన్ నెంబర్లు ఉంటాయని పిల్లలకు సంబంధించి గాని మహిళలకు సంబంధించి గాని ఆపద సమయంలో ఈ టోల్ ఫ్రీ నెంబర్స్ ఉపయోగించాలని వివరించాడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ప్రకాష్, వేణు జ్యోతి ఏఎన్ఎం విజయలక్ష్మి ఆశ వర్కర్, జీడి రజిత, మహిళలు, తదితరులు పాల్గోన్నారు.